ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

హన్మకొండ, వరంగల్, జనగాం, మహబూబాబాద్, భూపాలపల్లి, ములుగు

మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం | 15 ఏప్రిల్, 2026 | పేజీలు : 08


## సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా అంబేద్కర్ జయంతి ఉత్సవాలు



**ప్రజాపక్షం/గార్ల :** రాజ్యాంగ పరివేక్షణే అంబేద్కర్‌కు నిజమైన నివాళిఅని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యుడు మాజీ వైస్ ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్ అన్నారు. డా.బిఆర్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలను మంగళవారంనాడు మండల పరిదిలోని రాంపురం గ్రామంలో సిపిఐ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా కట్టెబోయిన మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన భారత రాజ్యాంగం దేశానికే దిక్సూచిఅని,ప్రజాస్వామానికి పునాదని అన్నారు. సమానత్వం స్వేచ్ఛ సౌభ్రాతృత్వం అనే మూల సూత్రాలతో రూపొందిన రాజ్యాంగాన్ని నేడు కేంద్ర ప్రభుత్వం ఆర్ఆస్ఆస్ భావజాలం ద్వారా బలహీనపరచే ప్రయత్నాలు జరుగుతున్నాయని అన్నారు. ముఖ్యంగా విధ్య,ఉపాది,రిజర్వేషన్లు, మైనారటీ హక్కులపై జరుగుతున్న దాడులు అంబేద్కర్ ఆశయాలకు వ్యతిరేకమని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ గార్ల మండల కార్యదర్శి జంపాల వెంకన్న, సింగు రమేష్,దార్ల నాగేష ఎల్లంకి లాలు,పాపారావు,సురేష్ ,మహేష్,లచ్చన్న,రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అందరివాడు

### ఎంపి డాక్టర్ కడియం కావ్య, మేయర్ గుండు సుధారాణి




**ప్రజాపక్షం/హనుమకొండ:** భారతరత్న, రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి. ఆర్ అంబెద్కర్ అందరివారని రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య వరంగల్ ఎంపి డాక్టర్ కడియం కావ్య పేర్కొన్నారు.మంగళవారం హనుమకొండలోని అంబేద్కర్ భవన్‌లో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను జిల్లా షెడ్యూల్డ్ కులాల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య, ఎంపీ డాక్టర్ కడియం కావ్య, రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్, గ్రేటర్ వరంగల్ మేయర్ గుండు సుధారాణి, జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి, అదనపు కలెక్టర్ రవి తదితరులు అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.జయంతి సందర్భంగా ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అధికారుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు.ఈ సందర్భంగా సిరిసిల్ల రాజయ్య మాట్లాడుతూ అంబేద్కర్ రాజ్యాంగం ద్వారా దేశ ప్రజలందరికీ సమాన హక్కులను కల్పించారని అన్నారు. ప్రపంచంలోనే అద్భుతమైన రాజ్యాంగాన్ని దేశానికి అందించిన ఘనత ఆయనదేనని పేర్కొన్నారు. సమసమాజ నిర్మాణం, స్వేచ్ఛ, సమానత్వం లక్ష్యాలుగా రాజ్యాంగాన్ని రూపొందించారని తెలిపారు. రాజ్యాంగాన్ని కాపాడుకోవడం ప్రతి పౌరుడి బాధ్యత అని, విద్యకు మరింత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ అంబేద్కర్ ఏక వర్గానికి చెందిన వారు కాదని, అందరి వాడని అన్నారు.మహిళలకు ఓటు హక్కు, విద్యా అవకాశాలు, సమాన హక్కులు కల్పించడంలో ఆయన పాత్ర కీలకమని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని సమయం, ప్రసూతి సెలవులు, లేబర్ చట్టాలు వంటి అనేక హక్కులు అంబేద్కర్ కృషి ఫలితమని చెప్పారు. ఓటు హక్కు ప్రతి పౌరుడికి శక్తివంతమైన ఆయుధమని, ప్రజాస్వామ్యంలో దానిని వినియోగించాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ ఎండీ రియాజ్ మాట్లాడుతూ, అంబేద్కర్ గారు ఎన్నో కష్టాలు ఎదుర్కొని ఉన్నత స్థాయికి ఎదిగారని అన్నారు. రాజకీయ, ఆర్థిక, సామాజిక న్యాయానికి రాజ్యాంగం బలమైన పునాది వేసిందన్నారు. రిజర్వేషన్లు అనేవి కోల్పోయిన హక్కులను తిరిగి పొందేందుకు కల్పించిన అవకాశమని తెలిపారు. పిల్లలకు నాణ్యమైన విద్య అందించాలని, అమ్మాయిలను అబ్బాయిలతో సమానంగా పెంచాలని సూచించారు.మేయర్ గుండు సుధారాణి మాట్లాడుతూ అంబేద్కర్ మార్గంలో నడవడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. సమానత్వం, సామాజిక న్యాయం విలువలను ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో మహిళలు, ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి అనేక పథకాలు అమలు అవుతున్నాయని తెలిపారు. జీడబ్ల్యూఎంసీలో అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.జిల్లా కలెక్టర్ చాహాత్ బాజ్‌పాయి మాట్లాడుతూ దేశ ఐక్యతకు రాజ్యాంగమే బలమైన ఆధారం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవోలు రాథోడ్ రమేష్, డాక్టర్ కన్నం నారాయణ, డీఆర్‌డీవో మేన శ్రీను, మెప్మా పీడీ జోనా, డీఎంహెచ్‌వో డాక్టర్ అప్పయ్య, డీడబ్ల్యూవో విశ్వజ, హౌసింగ్ పీడీ సిద్ధార్థ నాయక్, మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ బండారి సురేందర్, నాయకులు మంద కుమార్, పుట్ట రవి, రామచంద్రరావు, చుంచు రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. అలాగే అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, ప్రజాసంఘాల ప్రతినిధులు హాజరయ్యారు.

### కుర్చపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా

## అభివృద్ధి చేస్తా: ఎమ్మెల్యే




**ప్రజాపక్షం/రఘునాథపల్లి:** కుర్చపల్లి గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసి, గ్రామానికి గోదావరి జలాలు తీసుకువచ్చి వ్యవసాయాన్ని సస్యశ్యామలం చేస్తానని స్టేషన్‌ఘనపూర్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి కడియం శ్రీహరి అన్నారు. మండలంలోని కుర్చపల్లి గ్రామంలో మంగళవారం పలు అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హాజరై గ్రామ శివారులో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. అదేవిధంగా గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించడంతోపాటు, ఎస్డిపి నిధులు రూ.25లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును ఆయన ప్రారంభించారు. అనంతరం డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా కుర్చపల్లి గ్రామ అంబేద్కర్ విగ్రహ కమిటీ ఆధ్వర్యంలో గ్రామంలోని బస్టాండ్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. తదనంతరం ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ కుర్చపల్లి గ్రామానికి నీటి పారుదల శాఖ అధికారులతో మాట్లాడి గోదావరి జలాలు తీసుకువచ్చే ప్రయత్నం చేస్తానని తెలిపారు. ప్రజలు నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు వారి కష్టసుఖాలలో పాలు పంచుకుంటూ, సమస్యలను పరిష్కరిస్తూ గ్రామాలను అబివృద్ధి చేస్తూ వారి నమ్మకాన్ని నిలబెట్టేందుకు అహర్నిశలు కృషి చేస్తానని వెల్లడించారు. అదేవిధంగా అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని పలు గ్రామాలలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మారుజోడు రాంబాబు, కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు లింగాల జగదీష్ చందర్‌రెడ్డి, కాంగ్రెస్ జిల్లా నాయకుడు మహేందర్‌రెడ్డి, నరేందర్, బుచ్చయ్య, పాల్గొన్నారు.

## భానుడు భగభగ

### నిప్పుల కొలిమిలా మారిన సూర్యప్రతాపం ఉష్ణోగ్రతల తీవ్రతకు అల్లాడుతన్న జనాలు

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో సూర్యప్రతాపంతో భానుడు నిప్పుల వర్షం కురిపిస్తున్నాడు.జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు ఉష్ణోగ్రతలు పెరిగి నిప్పలకొలిమిలా మారింది. జిల్లాలో మంగళవారం అత్యధికంగా 41 డిగ్రీల ఉష్ణోగ్రతలకు చేరగా సూర్యప్రతాపంతో రానున్న మరో వారం రోజుల్లో45 డిగ్రీల అధిక ఉష్ణోగ్రతలకు చేరుకునే అవకాశాలు ఉన్నట్లు వాతావారణ శాఖ ఇప్పటికే హెచ్చరికలు జారీ చేసింది. గ్రామాల్లో అత్యవసరమైతే తప్ప మండుతున్న ఎండలను తట్టుకునేందుకు ఉదయం పది దాటిందటే జనాలు తమ ఇళ్ల నుండి బయటకు రాలేక ఇళ్లకే పరిమితమవుతున్నారు. రోడ్లు, వీధుల్లో జన సంచారం లేక నిర్మానుష్యంగా మారాయి. ఉష్ణోగ్రతల తీవ్రత అధికంగా మారడంతో ఉక్కపోత భరించలేక తమ ఇళ్ళలో అందుబాటులో ఉన్న ఏసిలు,కూలర్లు,ఫ్యాన్ ల మీద ఆధారపడి ఉపశమనం పొందుతున్నారు.

**ఎండల తీవ్రత కారణంగా గ్రామాల్లో హెచ్చరికలు**

జిల్లా వ్యాప్తంగా రోజురోజుకు ఎండల తీవ్రత 42 డిగ్రీల నుండి 45 డిగ్రీలకు పెరుగనుండటంతో కాళేశ్వరం గ్రామ పంచాయతీ పరిధిలో సంబంధిత అధికారులు రానున్న రోజుల్లో ఎండల తీవ్రతపై పలు హెచ్చరికలు, సూచనలు జారీ చేసారు. పెరుగుతున్న ఎండల తీవ్రత దృష్ట్యా అత్యవసరంగా బయటకు వెళ్లే సమయంలో తప్పనిసరి జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండలో బయటకు వెళ్లేటప్పుడు వదులుగా ఉండే కాటన్ దుస్తులు ధరించాలని, గొడుగు,టోపి,చెప్పులు తప్పనిసరిగా వెంట తీసుకెళ్లాలని తెలిపారు. ఆహారం, పానీయాల విషయంలో కూడా తగు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. దాహం వేయకపోయినా తరుచుగా నీళ్లు తాగాలని, కొబ్బరి నీళ్ళు, మజ్జిగ, ఓఆర్ఎస్ తీసుకోవాలని, ఆల్కాహాల్, టీ, కాఫీ, శీతలపానీయాలకు దూరంగా ఉండాలని, నూనె పదార్థాలు నియంత్రించాలని, పిల్లలు, వృద్దులు, గర్భిణీలు ఎండలో తిరగకుండా పలు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. ఎండలో తిరగడం కారణంగా వడ దెబ్బ సోకే అవకాశాలుంటాయని తల తిరగడం,అలసట లక్షణాలు ఉంటే వెంటనే నీడకు వెళ్లి విశ్రాంతి తీసుకోవాలని, చల్లని నీటి గుడ్డతో ఒంటిని తుడవాలని సూచించారు. పరిస్థితి తీవ్రంగా ఉంటే దగ్గరలో ఉన్న ఆసుపత్రికి వెళ్లాలని హెచ్చరికలో పేర్కొన్నారు.



## ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

**ప్రజాపక్షం/మంగపేట:** ములుగు జిల్లా మంగపేట మండలం తిమ్మంపేట గ్రామంలో మణికంఠ గ్రామ ఐక్య సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని మంగళవారం కాంగ్రెస్ పార్టీ మంగపేట మండల మహిళా అధ్యక్షురాలు శానం నిర్మల రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం నిర్మల మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సంక్షేమానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని రైతులు పండించిన ప్రతి ధాన్యం గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఆమె రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సత్యనారాయణ రెడ్డి, ఏపీఎం సీసీలు సత్యనారాయణ నాగమణి, రమేష్, రైతులు ఆక సత్యనారాయణ, శానం నవీన్, మీసా రామారావు, చిలకమర్రి లక్ష్మయ్య, చిలకమర్రి ముత్తయ్య, ఆకిరెడ్డి రాంబాబు, ప్రకాష్ పాల్గొన్నారు.

## ఇంటర్ ప్రథమ సంవత్సరం ఫలితాలలో మెరిసిన కిరణ్మయి

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** ఇంటర్ ప్రథమ సంవత్సరం పరీక్షల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి అగ్రస్థానం లో నిలిచిన కిరణ్మయి ని పసర పోలీస్ స్టేషన్ అధికారులు ఘనంగా సన్మానించారు కిరణ్మయి పసర పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న హోమ్ గార్డ్ సనప నాగేశ్వరరావు కుమార్తె కావడం విశేషం ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ దయాకర్ సబ్ ఇన్స్పెక్టర్ తాజుద్దీన్‌లు కిరన్మయి కి శాలువా కప్పి సత్కరించి రూ5000 నగదు పారితోషికం అందజేశారు ఆమె సాధించిన విజయాన్ని ప్రశంసిస్తూ అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కిరణ్మయి విద్యలో మరింత రాణించి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు తల్లిదండ్రులకు మంచి పేరు తెచ్చుకుని సమాజంలో అందరి మన్ననలు పొందాలని సూచించారు కష్టపడి చదివితే ఏ పరిస్థితులుల్లోనైనా విజయం సాధించవచ్చని కిరణ్మయి ఇతర విద్యార్థులకు ఆదర్శంగా నిలిచిందని కొనియాడారు స్థానికులు కూడా ఆమె విజయం పై హర్షం వ్యక్తం చేశారు ఈ కార్యక్రమంలో పోలీస్ స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు అంబేద్కర్

**ప్రజాపక్షం/ తొర్రూరు :** భారతదేశానికి మహోన్నతమైన రాజ్యాంగాన్ని అందించిన మహనీయుడు డాక్టర్ బీ.ఆర్.అంబేద్కర్ అని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సీరాజేందర్‌రెడ్డి అన్నారు. హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టిస్ వ్యవస్థాపకులు మంగళపల్లి హుస్సేన్ ఆధ్వర్యంలో డివిజన్ కేంద్రంలో మంగళవారం రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఝాన్సీరెడ్డి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. పలు రంగాల్లో కృషి చేసిన పలువురికి హ్యూమన్ రైట్స్ ఆధ్వర్యంలో పురస్కారాలు అందించారు. హుస్సేన్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తూనం శ్రావణ్‌కుమార్‌తో కలిసి ఝాన్సీరెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాల సాధనకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. మహనీయుడు అంబేద్కర్ స్ఫూర్తితోనే ప్రజా ప్రభుత్వం నడుస్తోందన్నారు. అంబేద్కర్ చెప్పిన మాటలను అనుసరిస్తూ ప్రతీ నియోజకవర్గంలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలలను ఏర్పాటు చేస్తుందన్నారు. హ్యూమన్ రైట్స్ ఫర్ సోషల్ జస్టీస్ సేవలు ప్రశంసనీయమన్నారు. ఈ కార్యక్రమంలో రాంమోహన్‌రెడ్డి, మహేశ్, అశోక్‌గౌడ్, రాంమూర్తి, రమేశ్, ఉమేశ్, సతీశ్, కుంభం మహేశ్‌గౌడ్, శ్రీనివాస్, మహంకాళి మల్లేశ్, త పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన ప్రపంచ జ్ఞాని జన్మదిన వేడుకలు



**ప్రజాపక్షం/ఆత్మకూరు:** భారత రాజ్యాంగ నిర్మాత, ప్రపంచ జ్ఞాని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఆత్మకూరుతో పాటు మండలంలోని గ్రామ గ్రామాన ఘనంగా జరుపుకున్నారు. ప్రతి గ్రామంలో గ్రామ సర్పంచ్ పాలకవర్గాలు వివిధ పార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనమైన నివాళులర్పించారు. ఆత్మకూరు మండల కేంద్రంలో సర్పంచ్ పర్వతగిరి మహేశ్వరి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. స్థానిక ఇన్స్పెక్టర్ సంతోష్ పాల్గొని మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను ఆచరిస్తూ రాజ్యాంగబద్ధంగా నడుచుకోవాలని పౌరులకు సూచించారు. ఆత్మకూర్ బి ఆర్ ఎస్ పట్టణ కమిటీ అధ్యక్షులు పాపని రవీందర్ ఆధ్వర్యంలో టిఆర్ఎస్ కార్యకర్తలు సంబరాలు జరుపుకున్నారు. బిజెపి మండల పార్టీ అధ్యక్షులు ఉప్పుగళ్ల శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో గూడేపాడు లో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. హౌస్ బుజార్గ్ సర్పంచ్ మౌలా, పెండల బిక్షపతి, ఎంసిపిఐ హనమకొండ సహాయ కార్యదర్శి నీలా రవీందర్ వారి వారి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. కొంత మంది రాజకీయ నాయకులు తమ స్వార్థానికి రాజ్యాంగాన్ని వాడుకుంటూ దాని మార్పు కొరకు ప్రయత్నాలు జరుగుతున్నాయని వాటిని ఎదిరించి రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన సమయం ఆసన్నమవుతున్నదని భారత పౌరులకు పిలుపునిచ్చారు. ఈ విధంగా ఆత్మకూరు మండల పరిధిలోని ప్రజలు పెద్ద ఎత్తున అంబేద్కర్ ను తలుచుకుంటూ సభలు సమావేశాలు నిర్వహించారు..

## యువత రాజ్యాంగ విలువలు తెలుసుకోవాలి



**ప్రజాపక్షం/భీమదేవరపల్లి:** మండలంలోని ముల్కనూర్ అంబేద్కర్ కూడలి వద్ద సోమవారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి సీఐ పులి రమేష్ మాట్లాడుతూ, అంబేద్కర్ దేశానికి అమూల్యమైన రాజ్యాంగాన్ని అందించిన మహానేత అని కొనియాడారు. నేటి యువత డ్రగ్స్ వంటి చెడు అలవాట్లకు లోనై తమ భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పిల్లలు సరైన మార్గంలో నడవడం తల్లిదండ్రుల బాధ్యత అని గుర్తు చేశారు. అంబేద్కర్ ఆశయాలు, ఆలోచనలు యువతకు చేరేలా చేయాల్సిన అవసరం ఉందన్నారు.అదేవిధంగా 'అరైవ్ అలైవ్'కార్యక్రమంలో భాగంగా వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సీఐ పులి రమేష్ ప్రమాణం చేయించారు.ఉత్సవ కమిటీ చైర్మన్ కొలుగూరి రాజు మాట్లాడుతూ, అంబేద్కర్ చూపిన మార్గం సమాజానికి దిక్సూచి లాంటిదని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను అందరూ ఆచరణలో పెట్టాలని పిలుపునిచ్చారు. గ్రామాల్లో యువతలో అవగాహన పెంచేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ జాలి ప్రమోద్ రెడ్డి,మాజీ జెడ్పిటిసి వంగ రవీందర్,అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్, మాజీ సర్పంచులు మాడుగుల కొమురయ్య,మంగ రామచంద్రం,గద్ద కుమారస్వామి,మాజీ ఎంపీటీసీ బొల్లంపల్లి రమేష్,కాంతారావు, తాళ్లపెల్లి మధుకర్, మాట్ల వెంకటస్వామి, మాడుగుల బాబు తదితరులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల విముక్తి కోసం పోరాడిన మహాజ్ఞాని అంబేద్కర్



**ప్రజాపక్షం/హసన్ పర్తి:** అక్షరమే ఆయుధంగా ఆత్మగౌరవమే ఊపిరిగా అణగారిన వర్గాల విముక్తి కోసం పోరాడిన మహాజ్ఞాని అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి చేయాలని ఎల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘ అధ్యక్షులు ఎర్ర తిరుపతి అన్నారు.భారత రాజ్యాంగ నిర్మాణ శిల్పి మహానేత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎల్లాపూర్ అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చరిత్రలో ఏప్రిల్ 14 కేవలం ఒక తేదీ మాత్రమే కాదని,ఒక సామాజిక విప్లవం ఉదయించిన రోజు అని అన్నారు. ఆయన ఏ ఒక వర్గానికో పరిమితమైన నేత కాదని.. మహానేత విలువలను కాంక్షించే ప్రతి మానవాళికి ఆరాధ్యమైన విశ్వగురువని తెలిపారు.సామాజిక న్యాయం,సమానత్వం స్వేచ్ఛ,సౌభ్రాతృత్వం అనే విలువలను సమాజంలో నెలకొల్పడమే ఆయన జీవిత లక్ష్యమని అన్నారు.బలహీన వర్గాలు, అణగారిన ప్రజల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన కృషి చిరస్మరణీయమని తెలిపారు.ఈ కార్యక్రమంలో గంగిళ్ళ మధుసూదన్ రెడ్డి, మోతి లింగారెడ్డి ,రేణుకుంట్ల రాజయ్య, వెలిసోజు మాజీ ఎంపిటిసి కల్వచర్ల సుదర్శన్, యువ నాయకుడు ఎర్ర నరేష్ మండల ప్రజాపక్షం రిపోర్టర్ ఎర్ర కుమారస్వామి గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఇస్రోకు ఎంపికైన ఎస్‌పిఆర్ ఎల్లాపూర్ విద్యార్థి నవీన



**ప్రజాపక్షం/హసన్ పర్తి:** ఇస్రో యువికా 2026 ద్వారా దేశవ్యాప్తంగా ఉన్న ప్రతిభావంతులైన విద్యార్థులను అంతరిక్ష విజ్ఞానం వైపు మళ్లించి వారిని శాస్త్రవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా నిర్వహించిన కార్యక్రమంలో భారతదేశం మొత్తం మీద 400 మంది విద్యార్థులను ఎంపిక చేయడం జరిగింది. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం నుండి 14 మంది విద్యార్థులు ఎంపికగా ఎస్ పి ఆర్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ (ఎల్లాపూర్) పాఠశాల విద్యార్థి టి నవీన (9వ తరగతి) ఎంపిక కావడం జరిగినది. పాఠశాల డైరెక్టర్ జగన్మోహన్ మాట్లాడుతూ ఇస్రో యువికా 2026 కు విద్యార్థులు ఎంపిక కావడం ఎంతో కష్టసాధ్యమైన ప్రక్రియని ఈ కార్యక్రమానికి విద్యార్థులను అత్యంత పారదర్శకంగా ఎంపిక చేయడం జరుగుతుందని దీనిలో భాగంగా ఆన్లైన్ క్విజ్ ,సైన్స్ ప్రదర్శనలను వివిధ ప్రతిభా కార్యక్రమాల ఆధారంగా విద్యార్థులను ఎంపిక చేసి దేశవ్యాప్తంగా ఉన్న 9ఇస్రో కేంద్రాలలో 15 రోజుల పాటు తరగతులను నిర్వహించి విద్యార్థులను అంతరిక్ష విజ్ఞానం వైపు మళ్ళించి వారిని యువశాస్త్రవేత్తలుగా తీర్చి దిద్దడమే ఈ ఇస్రో యువికా 2026 కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని ఇందులో భాగంగానే మా పాఠశాల విద్యార్థి ఎంపిక కావడం మా పాఠశాలకు మరియు తెలంగాణ రాష్ట్రానికి గర్వ కారణమని దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తి కేవలం యువకులైన విద్యార్థులకే సాధ్యమని మా పాఠశాల విద్యార్థులు యువ శాస్త్ర వేత్తలుగా ఎదిగే దిశగా మా పాఠశాల ఉపాధ్యాయ బృందం కృషి చేస్తున్నారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎస్ఆర్‌కు స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, బిఎస్‌సి అగ్రికల్చర్ గుర్తింపు

**ప్రజాపక్షం/వరంగల్ టౌన్ :** వరంగల్‌లోని ఎస్.ఆర్. యూనివర్సిటీ మరో ముఖ్యమైన మైలురాయిని సాధించింది.భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి (ఐసీఏఆర్) నుండి స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, బీఎస్సీ (హానర్స్) అగ్రికల్చర్ ప్రోగ్రామ్ రెండింటికీ గుర్తింపు లభించింది. ఈ గుర్తింపుతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల్లో స్కూల్/కాలేజ్, ప్రోగ్రామ్ స్థాయిలలో ఐసీఏఆర్ గుర్తింపు పొందిన తొలి ప్రైవేట్ యూనివర్సిటీగా ఎస్ఆర్ యూనివర్సిటీ నిలిచింది. ఈ గుర్తింపు 16 మార్చి 2026 నుండి ఐదు సంవత్సరాల పాటు అమల్లో ఉంటుంది. ఈ నిర్ణయం నేషనల్ అగ్రికల్చరల్ ఎడ్యుకేషన్ అక్రిడిటేషన్ బోర్డ్ 42వ సమావేశంలో నిర్ణయం తీసుకోబడింది. ఐసీఏఆర్ కు చెందిన ఈ సంస్థ దేశంలో వ్యవసాయ విద్య, పరిశోధనను పర్యవేక్షించే అగ్ర సంస్థ. ఐసీఏఆర్ గుర్తింపు అనగా ఒక విద్యాసంస్థ విద్యా ప్రమాణాలు, మౌలిక వసతులు, అధ్యాపక బలం, పరిపాలన, విద్యార్థుల ఫలితాలలో ఉన్నత ప్రమాణాలను సాధించిందని అర్థం. ఈ ప్రక్రియలో నిపుణుల బృందం (పీర్ రివ్యూ టీం ) ద్వారా కఠినమైన సమీక్ష జరుగుతుంది. వ్యవసాయ రంగంలో నాణ్యమైన విద్య, నైపుణ్యాభివృద్ధి, పరిశోధనలపై విశ్వవిద్యాలయం చేస్తున్న కృషికి ఈ గుర్తింపు నిదర్శనమని ఆయన పేర్కొన్నారు. ఈ గుర్తింపు ద్వారా స్కూల్ ఆఫ్ అగ్రికల్చర్, సంబంధిత కోర్సుల ప్రతిష్ట మరింత పెరుగుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ పి.వి రమణరావు, డీన్ – ఆపరేషన్స్, గ్రోత్ ప్రొఫెసర్ అర్చనా రెడ్డి, ఐక్యూఏసీ డైరెక్టర్ ప్రొఫెసర్ పి.వి. రాజశేఖర్, ఐక్యూఏసీ ప్రతినిధులు, అధ్యాపకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

**ప్రజాపక్షం/జనగామ:** రోడ్డు భద్రతా నియమాలు పాటించి ప్రాణాలు కాపాడుకోవాలని అదనపు కలెక్టర్ బెన్షాలోమ్, డిసిపి రాజమహేంద్రనాయక్ పిలుపునిచ్చారు. ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా మంగళవారం పోలీస్, రవాణ శాఖ ఆధ్వర్యంలో రోడ్లను పరిశీలించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేయించారు. రోడ్డు భద్రతపై అవగాహన పెంపొందించుకోవాలని, రాంగ్ రూట్‌లో వెళ్లకూడదని, వాహనదారులు తప్పక హెల్మెంట్ ధరించాలని, కార్ నడిపే వారు సీట్ వెల్ట్ దరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో డిటిఓ జివి శ్రీనివాస్‌గౌడ్, సిఐ సత్యనారాయణరెడ్డి, ఎస్ఐలు చెన్నకేశవులు, భరత్‌తో పాటు పోలీస్ సిబ్బంది, ఆర్‌టిఓ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలి

**ప్రజాపక్షం/మరిపెడ:** కొనుగోలు కేంద్రాల్లో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పించాలని, కొనుగోలు ప్రక్రియ సాఫీగా సాగేలా అధికారులు ఏర్పాట్లు చేయాలని అధికారులను ప్రభుత్వ విప్, డోర్నకల్ ఎమ్మెల్యే జాటోతు రాంచంద్రునాయక్ సూచించారు. మంగళవారం ఆయన మరిపెడ మండలంలోని తండ ధర్మారం, తానంచర్ల గ్రామాల్లో పీఏసీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అధికారులు అప్రమత్తంగా ఉండి కొనుగోలు కేంద్రాల్లో రైతులకు టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగంధర్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కాలం రవీందర్ రెడ్డి, బండ మధు రెడ్డి, ఉపసర్పంచ్ వెంకన్న, పాల్గొన్నారు.

## లక్ష్మీపురం తండాలో సిఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

**ప్రజాపక్షం/గూడూరు:** మహబూబాబాద్ జిల్లా గూడూరు మండలంలోని లక్ష్మీపురం తండ గ్రామపంచాయతీ పరిధిలో ముఖ్యమంత్రి సహాయనిధి సిఎంఆర్‌ఎఫ్ చెక్కులను గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మంగళవారం లబ్ధిదారులకు పంపిణి చేశారు.అఖిలవానికి రూ 15000 వాంకుడోత్ బుజ్జికి 15000 రూ భూక్య మోహన్‌కు 22000 రూ చొప్పున గ్రామ పార్టీ అధ్యక్షుడు వాంకుడోత్ నవీన్ నాయకుడు కొడి రవి కలిసి లబ్ధిదారులకు చెక్కులు పంపిణి చేశారు.ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న పేద కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పడే ఉద్దేశంతో ఈ చెక్కులను అందజేయడం జరిగింది వారు తెలిపారు. ప్రజా ప్రభుత్వం పేదల ఆరోగ్య సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉండి అవసరమైన వారికి ఆర్థిక సహాయం అందించడం అభినందనీయమని వారు తెలిపారు సిఎం రేవంత్‌రెడ్డి మహబూబాబాద్ ఎమ్మెల్యే డాక్టర్ మురళి నాయక్ కు గ్రామ ప్రజల తరపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. .ఈకార్యక్రమంలో భూక్య వీరన్న అజ్మీర అశోక్ వాంకుడోత్ సక్రాం అజ్మీర సతీష్ జరుపుల నవీన్ బాదావత్ మిచ్చ పాల్గొన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/జనగామ టౌన్:** రాజ్యాంగ నిర్మాత డా. బీఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా ఉత్సవ కమిటి అధ్యక్షులు కిషోర్, ఎస్సీ సంక్షేమ శాఖ అధికారి విక్రమ్, ఎస్సీ కార్పోరేషన్ ఈడీ మాధవిలత, వివిధ సంఘాల నాయకుల ఆధ్వర్యంలో డా. బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. నివాళులు అర్పించిన వారిలో మున్సిపల్ కమిషనర్ మహేశ్వర్‌రెడ్డి, షెడ్యూల్ కులాల సంఘాల అధ్యక్షులు, కార్యదర్శులు, సభ్యులు డా. సుగుణాకర్‌రాజు, డా. రాజమౌళి, నర్సింహరావు, శ్రీనివాస్, పార్నంది వెంకటస్వామి, అడ్వకేట్ సాధిక్ అలి, తదితరులున్నారు.

## కొడకండ్లలో



**ప్రజాపక్షం/కొడకండ్ల:** మండలంలోని పాకాల గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా బహుజన ఐక్యవేధిక, స్థానిక సర్పంచ్ తుడి అనూష యుగంధర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన జయంతి వేడుకలలో టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సి రాజేందర్ రెడ్డి హాజరవడం జరిగింది. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వారు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం మాట్లాడుతూ అంబేద్కర్ సమాజంలో సమానత్వం, న్యాయం, స్వేచ్ఛ వంటి విలువలకు పునాది వేసిన మహనీయుడని కొనియాడారు. అణగారిన వర్గాల అభ్యున్నతికి ఆయన చేసిన సేవలు అపారమని, ఆయన చూపిన మార్గం ప్రతి ఒక్కరికి ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో దళిత రత్న అందె యాకయ్య, రవీందర్, సోమశేఖర్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా కొడకండ్ల బ్లాక్ చౌరస్తాలో ఎస్ఐ చింతరాజు అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చౌరస్తాలో కూడా యూఎన్ఎస్ఐ మాజీ అధ్యక్షుడు దేశగాని హరగోపాల్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్‌చేసి సంబరాలను నిర్వహించారు.

## పాలకుర్తిలో



**ప్రజాపక్షం/పాలకుర్తి:** అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం డా. బీఆర్ అంబేద్కర్ అనేక సేవలు చేశాడని టీపీసీసీ ఉపాధ్యక్షురాలు హనుమాండ్ల ఝాన్సిరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ఆదేశానుసారం భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబాసాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ అంబేద్కర్ దేశానికి సమానత్వం, సామాజిక న్యాయం, రాజ్యాంగ పరిరక్షణ వంటి గొప్ప విలువలను అందించిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జలగం కుమార్, నాయకులు, తదితరులున్నారు.

# సమసమాజ స్థాపనకు పోరాడిన వ్యక్తి అంబేద్కర్



**ప్రజాపక్షం/హనుమకొండ :** సామాజిక న్యాయం, సమానత్వంతో పాటు ఆర్థిక అవకాశాలు, విద్యాభివృద్ధి, సామాజిక రక్షణ కొరకు పోరాడిన ధీరోద్ధాతుడు డాక్టర్ భీంరావ్ రాంజీ అంబేద్కర్ అని ఎన్పీడీసీఎల్ సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి అన్నారు . మంగళవారం హనుమకొండ నక్కలగుట్టలోని ఎన్పీడీసీఎల్ విద్యుత్ భవన్ కార్పొరేట్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించిన బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలకు సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ఆయన చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం డైరెక్టర్లు వి. మోహన్ రావు,వి.తిరుపతి రెడ్డి , టి. మధుసూదన్, సి. ప్రభాకర్ లు పూలతో నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా సీఎండీ కర్నాటి వరుణ్ రెడ్డి మాట్లాడుతూ భారత రాజ్యాంగ రూపకల్పనలో డాక్టర్ అంబేద్కర్ పాత్ర అద్వితీయమైనదని, ఆయన మన దేశానికి మూలస్తంభం వంటివారని అన్నారు. సమాన న్యాయం, వ్యక్తి స్వేచ్ఛ, సామాజిక సమానత్వం అనే మూడు మహత్తర లక్ష్యాలను రాజ్యాంగంలో పొందుపరచి, ప్రతి పౌరుడికీ గౌరవప్రదమైన జీవితం గడిపే హక్కు కల్పించిన మహర్షిగా అంబేద్కర్ చిరకాలం స్మరణీయులని ఆయన కీర్తించారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు వి. మోహన్ రావు, వి.తిరుపతి రెడ్డి , టి. మధుసూదన్, సి. ప్రభాకర్ , సివిఓ బోనాల కిషన్ ,సి.ఈ లు కె . తిరుమల్ రావు, రాజు చౌహాన్ , అశోక్ , వెంకటరమణ , అన్నపూర్ణ, సీజీఎం రవీంద్రనాథ్, రమేష్ , జీఎంలు శ్రీకాంత్, హేమంత్ కుమార్, కళాధర్ రెడ్డి, కృష్ణ మోహన్, నాగ ప్రసాద్, వెంకట కృష్ణ , తదితర ఉద్యోగులు పాల్గొన్నారు.

## వేలేరులో



**ప్రజాపక్షం/వేలేరు:** డా,బి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతీ వేడుకలు మంగళవారం వేలేరు మండలంలోని వివిధ గ్రామాలలో ఘనంగా నిర్వహించగా వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహప్రతిష్టాపన కమిటి ఆద్వర్యంలో జరిగిన అంబేద్కర్ జయంతీ వేడుకల కార్యక్రమంలో గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి,కమ్మరిపేట సర్పంచ్ జోడుముంతల కిరణ్,మద్దెలగూడెం సర్పంచ్ హనుమకొండ మనోజ్‌కుమార్,మాజీమంత్రి గుండె విజయరామారావు,ఎస్సై ఎ సురేష్,సిపిఐ మండలకార్యదర్శి గడ్డమీది శంకరయ్య,సిపిఐ జిల్లా నాయకుడు మేకల శంకరయ్య,డిహెచ్‌పిఎస్ జిల్లా అధ్యక్షుడు రాజారపు రత్నం,ఉపఅధ్యక్షుడు రొంటాల దేవ,బొడిగె కమలాకర్ వక్కల ప్రథిభ,ప్రతిష్టాపన కమిటి సభ్యులు కోడూరి రవి,గడమల్ల మొగిళి,మొగిళిచెర్ల చంద్రమౌళి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించగా వార్డు సభ్యురాలు ప్రవళిక ఆద్వర్యంలో డిజె సౌండ్స్‌తో ర్యాలీగా ఊరేగింపు చేసి అంబేద్కర్ జయంతీ వేడుకలలో పాల్గొనడం గ్రామంలో నూతనోత్తేజాన్ని కలిగించింది.అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో బాగంగా ఎస్సై సురేష్ రోడ్డు భద్రత నివారణలో బాగంగా ప్రజలచేత ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. కార్యక్రమంలో ఉపసర్పంచ్ శ్రీకర్,మాజీఉపసర్పంచ్ సద్దాంహుస్సేన్,మరిజె నర్సింగారావు,కొయ్యడ మహేందర్ నవచైతన్య యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ టౌన్‌లో



**ప్రజాపక్షం/హనుమకొండ టౌన్ :** గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ లో రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 వ జన్మదిన వేడుకలు గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు అధ్యక్షతన ఘనంగా జరిగాయి. క్లబ్ ఆవరణలో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గారి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఆయన ఆశయ సాధనకు కృషి చేస్తామని ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు వేముల నాగరాజు, ప్రధాన కార్యదర్శి బొల్లారం సదయ్య, కోశాధికారి బొల్ల అమర్, ఉపాధ్యక్షులు గోకారపు శ్యాం, బొడిగె శ్రీను,కొడిపెల్లి దుర్గాప్రసాద్ రావు, సహాయ కార్యదర్శులు పొడిచెట్టి విష్ణువర్ధన్, ఈసీ మెంబర్లు వీరగోని హరీష్, ఎండీ నయీంపాషా, జర్నలిస్టులు గునిశెట్టి విజయభాస్కర్, దాసరి శ్రీనివాస్, శ్రీహరిరాజు, తొట తిరుమల్, చేతి శ్రీనివాస్, సంపెట వెంకటేశ్వర్లు, ప్రదీప్ రాజ్, సెంసాని మోహన్, కిషోర్, మాడ నర్సయ్య, గజ్జి సురేష్, ఇస్లావత్ దేవేందర్, సునీల్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## స్టేషన్ ఘనపూర్‌లో



**ప్రజాపక్షం/స్టేషన్ ఘనపూర్ :** రాజ్యాంగాన్ని మార్చేయాలని, రిజర్వేషన్లు ఎత్తివేయాలని కేంద్రం చేస్తున్న కుట్రలపై దళిత సమాజం సంఘటితంగా పోరాడాలని మాజీ ఉప ముఖ్యమంత్రి, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి కోరారు.భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గారి 135 వ జయంతి సందర్భంగా స్టేషన్ ఘనపూర్ పట్టణలో భారీ ర్యాలీ నిర్వహించారు. ముందుగా శివునిపల్లి లోని అంబేద్కర్ విగ్రహానికి మరియు బస్టాండ్ సెంటర్ వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి ఎమ్మెల్యే కడియం శ్రీహరి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అంబేద్కర్ వాదులకు అంబేద్కర్ జయంతి శుభాకాంక్షలు తెలిపారు. భారత రత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ గొప్ప మానవతా వాది, సంస్కరణవాది అని కొనియాడారు. దళితులకు దైవ సామానులైన అంబేద్కర్ చూపిన మార్గంలో పయనిస్తూ అయన అయన ఆశయాల సాధనకు ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ప్రపంచంలోనే అతి గొప్ప లిఖితపూర్వక రాజ్యాంగాన్ని దేశానికి అందించిన మహానుభావుడని తెలిపారు. అనేక శతబ్దాలుగా అణచివేతకు, అవమానాలకు గురవుతున్న దళిత సమాజాన్ని మేలుకొల్పాలి, సమాన అవకాశాలు కల్పించాలని రాజ్యాంగంలో హక్కులను, రిజర్వేషన్లను కల్పించారాని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డివో వెంకన్న, మున్సిపల్ చైర్మన్ తాటికొండ వినయ్ కుమార్, మార్కెట్ కమిటీ చైర్మన్ లావణ్య శిరీష్ రెడ్డి, మున్సిపల్ కౌన్సిలర్లు, తహసీల్దార్, ఎంపిడివో, దళిత సంఘాల నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకలు..



**ప్రజాపక్షం/కేయూ క్యాంపస్ :** అంబేద్కర్ ను ఏ ఒక్క కులానికో, ఒక మతానికో అంటుకట్టవద్దోని,అంబేద్కర్ అందరివాడని ఫూలే ఆశయ సాధన సమితి (పాస్ ) రాష్ట్ర అధ్యక్షులు ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. మంగళవారం అంబేద్కర్ 136వ జయంతిని పురస్కరించుకొని ఫూలే ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో భారత రత్న డాక్టర్ భీమ్ రావ్ రాంజీ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం మాట్లాడుతూ ఈ దేశ రాజ్యాంగం అందరిదైనప్పుడు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మాత్రం కొందరువాడు ఎలా అవుతాడని, ఆయన అందించిన ఫలాలు సబ్బండ వర్గాలకు ఏదో రూపంలో అందుతున్నాయని ప్రొఫెసర్ సంగని మల్లేశ్వర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫూలే ఆశయ సాధన సమితి ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడురి శాస్త్రి, రాష్ట్ర పాస్ నాయకులు ఆచార్య బి సురేష్ లాల్, ఆచార్య ఈసం నారాయణ, ఆచార్య తిరుమలి,మెరుగు బాబు యాదవ్, జిల్లా నాయకులు డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ వంగాల సుధాకర్, తాళ్లపల్లి నరేశ్ తదితరులు పాల్గొన్నారు.

## నడికూడలో

**ప్రజాపక్షం/నడికూడ :** భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా అత్యంత వైభవంగా నడికూడ కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో జరిగాయి.ఈ సందర్భంగా గ్రామలలోని అంబేద్కర్ విగ్రహానికి ప్రజాప్రతినిధులు,పలువురు పూలమాలలు వేసి,పాలాభిషేకం చేసి ఘనంగా నివాళులర్పించారు.అంబేద్కర్ ఆశయాలను స్మరించుకుంటూ పలువుర్గు మాట్లాడుతూ,దేశానికి అంబేద్కర్ చేసిన సేవలను కొనియాడారు. అంబేద్కర్ కేవలం ఒక వర్గానికి చెందిన వారు కాదని,భారత జాతి గర్వించదగ్గ గొప్ప మేధావి అని అందరివాడు అంబేద్కరుడుఅని పేర్కొన్నారు.ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని,విద్య ద్వారానే సామాజిక మార్పు సాధ్యమని గ్రామ ప్రజలకు పలువురు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు,యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## లింగాలఘణపురంలో

**ప్రజాపక్షం/లింగాలఘణపురం:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి పురస్కరించుకొని, మండలంలోని బండ్ల గూడెం గ్రామంలోని గల, అంగన్ వాడి కేంద్రంలో, ఉపాధ్యాయురాలు కోటేశ్వరి ఆధ్వర్యంలో, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు, అంగన్ వాడి విద్యార్థుల చిన్నారులచే, అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలవేసి, వారికి నివాళులర్పించారు. ఉపాధ్యాయురాలు కోటేశ్వరి మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి, సందర్భంగా ఇంత చక్కటి కార్యక్రమం, చేసే అవకాశం ఈ చిన్నారులకు దక్కిందని, ఆనందం వ్యక్తం చేశారు.

## బచ్చన్నపేటలో

**ప్రజాపక్షం/బచ్చన్నపేట:** మండల కేంద్రంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ అధ్యక్షులు కంత్రి సత్తయ్య ఆధ్వర్యంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బీమ్‌రావ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలలో ముఖ్య అతిథిగా నర్మెట సీఐ అబ్బయ్య పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో విగ్రహ ప్రతిష్టాపన కమిటీ సభ్యులు బాలనర్సయ్య, రాజశేఖర్, రాజు, రమేష్, సర్పంచ్ నర్సింగరావు, ఉప సర్పంచ్ రజిత వెంకటయ్య, తదితరులు పాల్గొన్నారు.

## జఫర్‌గడ్‌లో

**ప్రజాపక్షం/జఫర్‌గడ్:** భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు తాటికాయల రాజేందర్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు నూకల ఐలయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు మంచాల ఎల్లయ్య, మాజీ మార్కెట్ చైర్మన్ బిక్షపతి, మాజీ ఎంపీటీసీల ఫోరం జిల్లా అధ్యక్షులు వెంకటస్వామి, సర్పంచ్‌లు మోహన్ రావు, సమ్మయ్య, నాయకులు ప్రభాకర్, శ్రీనివాస్, మొగిలి, యాకయ్య, ఎల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/టేకుమట:** పేద ప్రజల బ్రతుకుల్లో వెలుగులు నింపిన మహనీయులు భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ దొంతుల శ్రీనివాస్ అన్నారు.మంగళవారం మండల కేంద్రంలో అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహనికి పూలమాల వేసి నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం కృషి చేసిన గొప్ప వ్యక్తి అంబేద్కర్ అని అన్నారు.ఈ సమాజంలో కులం మతం లేదు మనుషులందరూ ఒక్కటే అని అంటరాని తనాన్ని ఎదురించి కులము అనే పదాన్ని కూకటీ వెల్లతో పెకిలించిన మహానీయుడు అంబేద్కర్ అని అన్నారు.ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన జిల్లా అధ్యక్షుడు అరుకొండ రాజన్న,సర్పంచ్‌లు మాట్ల శ్రీనివాస్,నాంపెల్లి వీరేషం,అంబాల కిరణ్,బొడ్డు తిరుపతి,కుర్రె మల్లయ్య,నేరెళ్ళ రామకృష్ణ,నాయకులు ఎలుకటి రాజయ్య,మారపెల్లి కొంరయ్య,గాదం దామెదర్,అంబాల రమేష్,పారనంది రాములు,బండి రవి,శాస్త్రాల కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

### ములుగులో



**ప్రజాపక్షం/ములుగుః** ములుగు మండల కేంద్రంలో బిజెపి మండల శాఖ అధ్యక్షుడు రాయంచు నాగరాజు ఆధ్వర్యంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో జిల్లా అద్యక్షులు సిరికొండ బలరాం పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతిసారి డాక్టర్ అంబేద్కర్ వారసత్వాన్ని భారతీయ జనతా పార్టీ గౌరవించింది. బిజెపి ప్రభుత్వం ద్వారా డాక్టర్ అంబేద్కర్‌కు అత్యున్నత భారతరత్న పురస్కారాన్ని ప్రధానం చేసింది. భారతదేశపు సామాజిక నిర్మాణాన్ని అద్వితీయ పాత్రను పోషించిన అత్యున్నత పురస్కారమిచ్చి బిజెపి పార్టీ గౌరవించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు జినుకల కృష్ణకర్ రావు, మండల ప్రధాన కార్యదర్శి లకావత్ రాజ్ కుమార్, ఉపాధ్యక్షులు లింగంపల్లి రవీందర్ రావు, పేరబోయిన హేమాద్రి, కార్యదర్శులు గుండబోయిన శ్రీహరిగౌడ్, బద్దుల లక్ష్మి, వేల్పుగొండ రఘువీర్, యాట సాగర్, కోశాధికారి వైనాల సంపత్, నాయకులు కట్టయ్య, జితేందర్ రావు, కొత్త విజేందర్, మమన్, అనిల్, వెంకటేష్, వంశీ, రాకేష్, నిఖిల్, తదితరులు పాల్గొన్నారు.

### వెంకటాపురం(నూగూరు)లో

**ప్రజాపక్షం/వెంకటాపురం(నూగూరు)ః** ములుగు జిల్లా వెంకటాపురం మండలం 135వ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని వెంకటాపురం మండల కేంద్రంలోని కాఫెడ్ స్వచ్ఛంద సేవా సంస్థ ఆవరణంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కమిటీ సభ్యులు గోగులమూడి హారికష్ణ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించుట కొరకు సభ్యులందరూ కట్టుబడి ఉండాలని తెలిపారు. అనంతరం ఎన్‌హెచ్‌ఆర్‌సి సభ్యులందరూ ప్రతిజ్ఞ చేసి జై భీమ్ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్‌ఆర్‌సి వెంకటాపురం, వాజేడు మండలాల ఇన్‌చార్జి, కాఫేడ్ సంస్థ డైరెక్టర్ బ్రదర్ లూర్డురాజు, జిల్లా కమిటీ నాయకురాలు గుర్రం సుభాషిని, మండలాధ్యక్షులు రాయుడు జయరాజు, మండల ప్రధాన కార్యదర్శి ముర్రం రాజేష్, ఉపాధ్యక్షులు శెట్టిపల్లి రామకృష్ణ, ఎన్ఎస్ ఆర్‌సి సభ్యులు పోరిశెట్టి ఆది, శివ, తదితరులు పాల్గొన్నారు.

# బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలను పాటిద్దాం



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** ప్రతి వాహనదారుడు తన వ్యక్తిగత బాధ్యతగా గుర్తించి బాధ్యతాయుతంగా ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ వాహనాలు నడపాలని వరంగల్ పోలీస్ కమిషనర్ సూచించారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న 'ప్రజా పాలన–ప్రగతి ప్రణాళిక' 99 రోజుల కార్యాచరణలో భాగంగా వరంగల్ పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో "అరైవ్ అలైవ్" రోడ్డు భద్రత అవగాహన కార్యక్రమాల్లో భాగం రెండవ రోజైన నేడు డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని హన్మకొండ లోని అంబేద్కర్ విగ్రహం వద్ద వర్ధన్నపేట శాసన సభ్యులు, విశ్రాంతి ఐపిఎస్ కె. ఆర్. నాగరాజు వరంగల్ పోలీస్ కమిషనర్, ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తామని, రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేస్తామని స్థానిక యువత చేత ప్రమాణం చేయించారు.ప్రతి ఒక్కరం ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని, యువత వేగం వాహనాలు నడపటం తో పాటు మద్యం సేవించి వాహనం నడపటం ప్రమాదకరమని, రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసులకు తమ వంతు సహకారం అందించాలని వర్ధన్నపేట శాసనసభ్యులు యువతకు సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రావు, ట్రాఫిక్, హన్మకొండ ఏసీపీ లు సత్యనారాయణ, నర్సింహారావు, ట్రాఫిక్ ఇన్స్ స్పెక్టర్లు సీతారెడ్డి, వెంకన్న, హన్మకొండ, సుబేదారి, కేయుసి ఇన్స్ స్పెక్టర్లు శివకుమార్, రంజిత్ కుమార్, రవికుమార్ తో పాటు ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంబేద్కర్ జ్ఞానయాత్ర సక్సెస్



**ప్రజాపక్షం/జనగామ:** అంబేద్కర్ జయంతి సందర్భంగా సోమవారం రాత్రి జనగామలో చేపట్టిన జ్ఞాన యాత్ర విజయవంతమైంది. జనగామ రైల్వే స్టేషన్ నుండి బస్టాండ్ చౌరస్తా అంబేద్కర్ విగ్రహం వరకు ఈ యాత్ర కొనసాగగా వేలాది మంది తరలి వచ్చారు. జ్ఞాన యాత్రను జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు ఝాన్సీరెడ్డి ప్రారంభించారు. పెద్ద వాహనంపై అంబేద్కర్ నిలువెత్తు చిత్రపటాన్ని ఏర్పాటు చేసి ఊరేగించారు. కోలాట ఆటలు, గొల్ల కురుమల డోలు వాయిద్యాలు, డప్పు చప్పుల్లలో యాత్ర సాగింది. అర్ధరాత్రి 12 గంటల వరకు ఈ యాత్ర సాగగా పోలీస్‌లు సైతం గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ యాత్రను ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఎ) ఆధ్వర్యంలో జరగగా డాక్టర్లు ముందు బాగంలో ఉండి అంబేద్కర్ వర్ధిల్లాలి, ఆయన ఆశయాలను సాధిస్తాం, రాజ్యాంగాన్ని రద్దు చేస్తే ఊరుకోమంటు నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఉత్సావల కమిటి అధ్యక్షులు గద్దల కిషోర్, దళిత సంఘాల నాయకులు డాక్టర్ సిహెచ్ రాజమౌళి, సుగుణాకర్ రాజు, లవకుమార్‌రెడ్డి, డాక్టర్ లక్ష్మి నారాయణ నాయక్, డాక్టర్ కృష్ణ, రంజిత్, లింగమూర్తి, డాక్టర్ వంశీ, మేడ శ్రీనివాస్, పార్నంది వెంకటస్వామి, గిరిమల్ల రాజు, మల్లిగారి రాజు, బొట్ల శేఖర్, జేరిపోతుల కుమార్, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల ఆశాజ్యోతి అంబేద్కర్



**ప్రజాపక్షం/భూపాలపల్లి :** దేశంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం భారత రాజ్యాంగాన్ని రూపొందించిన గొప్ప మహానీయుడు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు కొనియాడారు. అంబేద్కర్ 135 వ జయంతి సందర్భంగా ఎస్సీ అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో అంబేద్కర్ సెంటర్లో ఏర్పాటు చేసిన జయంతి వేడుకలకు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ సెంటర్లో ఉన్న విగ్రహానికి, చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ అట్టడుగు కులంలో పుట్టి అణగారిన వర్గాల అభివృద్ధి కోసం భారత రాజ్యాంగాన్ని రచించి ప్రపంచ మేధావిగా పేరు గాంచిన మహోన్నత వ్యక్తి అని అన్నారు. రాబోయే జయంతి వరకు భూపాలపల్లి జిల్లా కేంద్రం లోని అంబేద్కర్ సెంటర్లో జంక్షన్ల అభివృద్ధి పరిచి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని అన్నారు. జిల్లా కేంద్రంలో కెటికె5 ఇంక్లైన్ అంబేద్కర్ భవన్ కళాక్షేత్రం ఏర్పాటుచేసి వచ్చే ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సంకీర్త్, ఐత ప్రకాశ్ రెడ్డి, రాజబాబు, కొమురయ్య, అడిషనల్ ఎస్పీ నరేష్ కుమార్, డీఎస్పీ సంపత్ రావు, ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఇందిర, కుల సంఘ నాయకులు రాచపల్లి భద్రయ్య, సంతోష్ నాయక్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

# ప్రమాదవశాత్తు కాలువలో పడి విజయ్ మృతి



**ప్రజాపక్షం/వరంగల్ క్రైమ్ :** హనుమకొండ జిల్లా శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామానికి చెందిన పూజారి విజయకుమార్ ప్రమాదవశాత్తు కాలువలో పడి మరణించినట్లు ధృవ పడింది. ప్రతి రోజు ఆయన నడిపే ద్విచక్ర వాహనం గుండ్లసింగారం శివారులోని కాకతీయ కాలువలో లభ్యమయింది. ప్రధాన కాలువలో నీరు నిలిచిపోవడంతో మృతుడు విజయ్ కి సంబంధించిన ఈ వాహనం కాలువలో బయటపడింది. కాకతీయ యూనివర్సిటీ ఎస్ఐ. బి. విజయ్ కుమార్ నేతృత్వంలో బంధుమిత్రులు, బాటసారుల సహాయ సహకారాలతో టీఎస్ 03 ఈయూ2731 ద్విచక్ర వాహనాన్నీ కాకతీయ యూనివర్సిటీ పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. కె.సీ .కెనాల్ కట్టపై నుండి విజయ్ వాహనంపై వెళ్తుండగా పశువులు, వాహనాలు అడ్డు రావడంతో ప్రమాదవశాత్తు ఆయన వాహనంతో సహా కాలువలో పడి మృతి చెందినట్లు నిర్ధారణ అయింది. తమ పిల్లల చదువుల కోసం హనుమకొండ కృష్ణ కాలనీలో నివాసం ఉంటున్న జర్నలిస్టు పూజారి విజయకుమార్ గౌడ్ (50 ) గత నెల మార్చి 24 మంగళవారం రోజున ఇంటి నుండి బయటకు వెళ్లి తిరిగి రాలేదు. అదృశ్యం కేసు నమోదు చేసి కేయూ పోలీసులు సర్కిల్ ఇన్స్పెక్టర్ ఎస్ . రవికుమార్ పర్యవేక్షణలో దర్యాప్తు చేస్తున్న క్రమంలో గత నెల 27 శుక్రవారం గీసుకొండ మండలం మొగిలిచర్ల సమీపంలోని ఎస్సారెస్పీ మెయిన్ కెనాల్ లో ఆయన మృతదేహం లభించింది. అయితే, ఆయన వాడే సెల్ ఫోన్ 9440149039 మాత్రం ఇంకా లభించలేదు. ఆయన ద్విచక్ర వాహనానికి ఎదురుగా వచ్చిన పశువులు, ఇతర వాహనాలు ఆయనను పొట్టన పెట్టుకున్నాయని కుటుంబ సభ్యులు, మిత్రులు వాపోతున్నారు.

# ఘనంగా బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం/తరిగొప్పుల:** భారత రాజ్యాంగ నిర్మాత, భారత రత్న డా. బీఆర్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకల సందర్భంగా అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షుడు కాత టోని ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో ఆయన విగ్రహానికి సర్పంచ్ అర్జుల జ్యోతి మదుసూధన్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో బృంగి శివకుమార్, జైపాల్, ప్రభుదాస్, లింగం, కనకయ్య, నాయకులు పాల్గొన్నారు.

### మద్దులపల్లి గ్రామంలో

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** మహాదేవపూర్ మండలంలోని మద్దులపల్లి గ్రామంలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను గ్రామస్థులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ ఎల్పుల సరిత ముఖ్య అతిథిగా హాజరై అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ, డాక్టర్ అంబేద్కర్ సేవలను కొనియాడుతూ, ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని సూచించారు. సమానత్వం, సామాజిక న్యాయం కోసం ఆయన చేసిన పోరాటం అందరికీ ఆదర్శమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ లచ్చిరెడ్డి,వార్డు సభ్యులు శ్రీజ, మనక్క, వెంకటేష్, తేజస్విని, శ్రావణి, అంబేద్కర్ కమిటీ చైర్మన్ సురేందర్, మాజీ సర్పంచ్ సునీత, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

### కాటారంలో

**ప్రజాపక్షం/కాటారం:** మండలకేంద్రంలో అంబేద్కర్ 135 వ జయంతి ఉత్సవాలను మహానీయుల ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా భారీ ర్యాలీ నిర్వహించి అంబేద్కర్ కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహానిక పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా కాటారం సబ్ కలెక్టర్ పాల్గొని మాట్లాడుతూ భారత రాజ్యాంగ కర్త అంబేద్కర్ కృషి అనిర్వచనీయమని అన్నారు.సమానత్వం,సామాజిక న్యాయంకోసం ఆయన చేసి పోరాటం ప్రపంచ మేధావుల ప్రశంసలు పొందిందని అన్నారు.అంటరానితనం నిర్మూలనలో ఆయన చేసిన కృషి మార్గదర్శకమైనదనిఅన్నారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ నాగరాజు,ఎంపిడిఓ బాబు,ఎస్సై రాజశేఖర్,గౌరవ అధ్యక్షుడు మధు,సర్పంచ్ పంతకాని సడవలి,మార్కెట్ కమిటీ చైర్మెన్ పంతకాని తిరుమల సమ్మయ్య,ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

### మహాదేవపూర్‌లో

**ప్రజాపక్షం/మహాదేవపూర్:** మండలంలోని అన్నారం కూడలి వద్ద నిరాధారణకు గురౌతున్న అంబేద్కర్‌విగ్రహానిక సుందరీకరణ పనులను మంగళవారం బహుజన సేన ఆధ్వర్యంలో శకుస్థాపన చేసారు.గత మూడేళ్ల క్రితం ఏర్పాటు చేసి అంబేద్కర్ విగ్రహానికి గౌరవం దక్కకపోవడం తో సుందరీకరణ చేసిమహానీయుని విగ్రహానిక గౌరవం దక్కే విధంగా సుందరీకరణ చేసి విగ్రహానికి గౌరవం లభించే కార్యక్రమానిక శంకుస్థాపన చేసారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి మాజీ జడ్పి చైర్మెన్ జక్కు శ్రీహర్షిణి,అన్నారం సర్పంచ్ ప్రభాకర్,ఉప సర్పంచ్ సమ్మయ్య,మంథని నియోజక వర్గ మహిళీ అధ్యక్షురాలు కేదారి గీతా బాయి,నాయకులు శ్రీపతి బాపు,శంకర్ లాల్,కొండ రవిందర్,అలీం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

### గోవిందరావుపేటలో

**ప్రజాపక్షం/గోవిందరావుపేట:** మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఈ రోజు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతిని పురస్కరించుకొని ఘనాంగా వేడుకలు నిర్వహించారు ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి ఇంచార్జ్ ఎంపీడీవో మమత పూలమాల వేసి నివాళులర్పించారు అనంతరం మిఠాయిలను పంపిణీ చేసి అంబేద్కర్ ఆశయాలను స్మరించుకున్నారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

### కాళేశ్వరంలో

**ప్రజాపక్షం/కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వరం గ్రామంలో మంగళవారం భారత రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కాళేశ్వరం బస్టాండ్ సమీపంలో ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గ్రామ అధ్యక్షులు చాకినారపు సమ్మయ్య ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళుర్పించారు.అనంతరం అంబేద్కర్ దేశానికి చేసిన విశేష సేవలను కొనియాడారు. సామాజిక సమానత్వం, విద్య ప్రాధాన్యం, రాజ్యాంగ విలువలపై పలువురు వక్తలు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, రాజకీయ నాయకులు, ప్రజాప్రతి ని ధులు, అంబేద్కర్ వాదులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అంబేద్కర్ ఆ శయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని వక్తలు పిలు పునిచ్చారు.జై భీమ్ నినాదాలతో కార్యక్రమం ఉత్సాహంగా ముగిసింది.

# రాజ్యాంగం ద్వారా ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి అంబేద్కర్

అంబేద్కర్ అందరివారు..
ఒక వర్గానికి ఆపాదించే కుట్ర
అన్యాయం, అక్రమాలకు చేస్తున్న
ప్రభుత్వాలపై పోరాడాలి
మాజీ మంత్రి హరీష్‌రావు



**ప్రజాపక్షం/ సిద్దిపేట :** అంబేద్కర కేవలం ఒక వర్గానికి పరిమితం కాదని... అందరి వాడని, కొంత మంది కావాలని అంబేద్కర్‌ను ఒక వర్గానికి ఆ ఆపాదించే కుట్ర చేస్తున్నారని మాజీ మంత్రి హరీష్‌రావు అన్నారు. భారతదేశం ప్రపంచంలో అతి పెద్ద ప్రజాస్వామ్యదేశంగా ఎదుగుతుందని అంటే అది అంబేద్కర్ రచించిన స్పూర్తి అన్నారు. సిద్దిపేట అర్బన్ మండలం తడ్కపల్లి, రూరల్ మండలం బంజెరుపల్లిలో అంబేద్కర్ విగ్రహలను మాజీ మంత్రి హరీష్‌రావు ఆవిష్కరించారు. విగ్రహానికి ఎవ్వరు వచ్చిన మొదట ఆహ్వానం పలికేది అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ స్పూర్తిని రగిలించే విధంగా గ్రామంలో ఆయన జయంతిరోజున విగ్రహం ఏర్పాటు చేయటం చాల సంతోషకరమన్నారు. భారత దేశం ప్రపంచంలోనే అతిపెద్ద ప్రజాస్వామ్య దేశంగా ఎదుగుతుందంటే అది అంబేద్కర్ రచించిన స్పూర్తి అన్నారు. అమెరికా లాంటి దేశాల్లో మహిళలకు ఓటు హక్కు రావలంటే దశాబ్దాల కాలం పట్టిందని, మనదేశానికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే రాజ్యాంగం ద్వారా ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించిన గొప్ప వ్యక్తి బాబాసాహెబ్ అంబేద్కర్ అన్నారు. నేటి యువత అంబేద్కర్‌ను స్పూర్తిగా తీసుకోవాలన్నారు. పేదరికం చదువుకు అడ్డుకాకుడదని అంబేద్కర్‌ను చూసి నేర్చుకోవాలన్నారు. అంబేద్కర్ మంచి జీవితం అనుభవించాలంటే విదేశాల్లో ఎక్కడైన స్థిరపడేవారని కాని దేశంలోని అణగారిన వర్గాల కోసం పోరాడి విజయం సాధించిన మహోన్నత వ్యక్తి అంబేద్కర్ అన్నారు. అలాంటి గొప్ప వ్యక్తి ఆశయాలను రాష్ట్రంలో ముందుకు తీసుకోవాల్సింది పోయి కాంగ్రెస్ ప్రభుత్వం అమలుకాని హామీలిచ్చి గద్దెనెక్కి ఏమిచేయలేక చేతులు ముడుచుకొని కూర్చుందన్నారు. చదువుకున్న పిల్లలకు 10 తరగతి పాసయితే రూ.10వేలు, ఇంటర్ పాసయితే రూ.25వేలు, డిగ్రీ పాసయితే రూ.2లక్షలు ఇస్తానని చెప్పి ఎస్సీ, ఎస్టీ విద్యార్థులను నమ్మించి మోసం చేశారన్నారు. కాంగ్రెస్ సర్కార్ అధికారంలోకి వచ్చి ఈ రెండున్నర ఏండ్లలో ఎస్సీ,ఎస్టీ బిసి విద్యార్థులకు ఒక్క రూపాయి ఇవ్వలేదన్నారు. దేశంలోని 28 రాష్ట్రాల్లో సచివాలయానికి అంబేద్కర్ పేరు పెట్టిన ఒకే నాయకుడు కెసిఆర్ అన్నారు. హైదరాబాద్‌లో నడిబొడ్డున అతిపెద్ద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తే కెసిఆర్ పెట్టించుతరనని తాళం వేసినట్లు తెలిపారు. కనీసం అంబేద్కర్‌కు దండ కూడ వేయని సంకుచిత మనస్తత్వం ఉన్న వ్యక్తి రేవంత్‌రెడ్డి అన్నారు. ఇప్పటికైన కాంగ్రెస్ ప్రభుత్వం దళిత బంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. యువత ఆన్‌లైన్ గేమ్‌లాడి జీవితాలను నాశనం చేసుకోవద్దన్నారు. డ్రగ్స్, మత్తు పదార్థాలు, వ్యసనాలకు దూరంగా ఉండాలని హరీష్‌రావు సూచించారు. అన్యాయాలు,అక్రమాలు చేస్తున్న ప్రభుత్వాలపై పోరాడాలన్నారు. పోరాటమే లేకుంటే తెలంగాణ వచ్చేది కాదన్నారు. అనంతరం సిద్దిపేట మోడ్రన్ బస్టాండ్, రూరల్ పోలీస్‌స్టేషన్ వద్ద అంబేద్కర్ విగ్రహలకు మాజీ మంత్రి హరీష్‌రావు పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## స్టేట్ ర్యాంకర్‌కు సన్మానం



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం గుండ్లపల్లి గ్రామానికి చెందిన ఇంటర్ సెకండియర్ విద్యార్థి మహేశ్‌యాదవ్ బైపీసీ సెకండియర్‌లో 992/1000 మార్కులతో స్టేట్ 5వ ర్యాంకు సాధించడంతో మంగళవారం సర్పంచ్ మమతనర్సింహాయాదవ్‌తో పాటు గ్రామస్థులు సన్మానించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ చదువులో రాణిస్తేనే వారికి మంచి గుర్తింపు ఉంటుందని తెలిపారు. అదేవిధంగా మంచి మార్కులు సాధించిన బోళ్ల దీక్షిత, పెంజర్ల వరుణ్‌యాదవ్, తాళ్ల వెంకటేష్‌గౌడ్‌లను అభినందించారు. ఈ కార్యక్రమంలో పసర్పంచ్ మన్నూరి సత్యనారాయణ, వార్డు సభ్యులు ఉప్పు నూతల సత్యనారాయణగౌడ్, బోల సదానందం, ఇందూరు మంజుల రాజు, ఎల్లంటి వినోద్‌కుమార్, చిట్టబోయిన శంకర్‌యాదవ్, బజారి శ్రీనివాస్‌రెడ్డి, కోమటి కిష్టయ్య, మన్నూరి దుర్గయ్య, నాగులపల్లి నర్సింలు తదితరులు ఉన్నారు.

## అంబేద్కర్ ఆశయాలను కొనసాగించాలి



**ప్రజాపక్షం/నర్సాపూర్:** నర్సాపూర్ మండల పరిధిలోని అచ్చంపేట గ్రామంలో డా.బాబా సాయబ్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఎస్సై రంజిత్ రెడ్డి సర్పంచ్ తుల్చమ్మ బిక్షపతి మాట్లాడుతూ, భారత రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనలు నేటికీ సమాజానికి మార్గదర్శకమని అన్నారు. సమాజంలో ఉన్న అసమానతలను తొలగించడానికి ఆయన చేసిన కృషి, భారత రాజ్యాంగ నిర్మాణంలో ఆయన పాత్ర చిరస్మరణీయమైనది. ఆయన ఆశయాల సాధనకు మనమంతా కృషి చేద్దాం అని పిలుపునిస్తున్నాను. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షులు ఎర్ర ప్రవీణ్, ఉపాధ్యక్షులు బొడపోచయ్య, నాయకులు ఆంజనేయులు, లింగం, కృష్ణ, భూమయ్య, శ్రీకాంత్, ప్రభాకర్, నీరుడు శివులు, కార్యదర్శి శ్రీనివాస్, అంగన్వాడి టీచర్ జ్యోతి, తదితరులుపాల్గొన్నారు.

## అల్లాదుర్గంలో అంబేద్కర్ జయంతి

**ప్రజాపక్షం/అల్లాదుర్గం:** భారత రాజ్యాంగ నిర్మాత, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 135వ జయంతి వేడుకలు మంగళవారం మండల వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. రాంపూర్ గ్రామంలో మండల పార్టీ అధ్యక్షుడు కొప్పుల శేషారెడ్డి, సర్పంచ్ గోపాల్ రెడ్డి, అల్లాదుర్గంలో సర్పంచ్ మద్దూరి సౌమ్య సురేష్ గౌడ్, బహిరండిబ్బలో సర్పంచ్ వీరప్ప నాయకులు ప్రభు, అప్పాజీపల్లిలో సర్పంచ్ రవి, చేవెళ్ల లో సర్పంచ్ మచందర్, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారత రాజ్యాంగ నిర్మాత కుప్ప మీద శక్తి సంపన్నుడని ఆయన చూపిన సమానత్వం, సామాజిక న్యాయం, అణగారిన వర్గాల అభివృద్ధి కోసం చేసిన సేవలు దేశచరిత్రలో చిరస్మరణీయమని పేర్కొన్నారురెడ్డిపల్లి గ్రామంలో అంబేద్కర్ జయంతి ఉత్సవాల్లో భాగంగా మాజీ ఎంపీటీసీ సాయికుమార్ తన సొంత నిధులతో అంబేద్కర్ విగ్రహవిష్కరణ కొరకు భూమి పూజ చేశారు. ఈ కార్యక్రమంలో యువజన సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలను నెరవేరుద్దాం

పాపన్నపేటలో అంబేద్కర్ విగ్రహవిష్కరణ
మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి



**ప్రజాపక్షం/పాపన్నపేట :** అంబేద్కర్ కలలను నిజం చేసి, వారి ఆశయాలను నెరవేరుద్దామని మెదక్ మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతరావు పేర్కొన్నారు. మండల కేంద్రమైన పాపన్నపేటలో అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకుని ఆయన అంబేద్కర్ విగ్రహ దాతగా వ్యవహరించారు. అలాగే ఆయన చేతుల మీదుగా విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అంబేద్కర్ అట్టడుగు వర్గాల వారి అభ్యున్నతికి ఎనలేని కృషి చేశారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల లేసి నివాళులర్పించారు. అంతకుముందు పాపన్నపేట గ్రామ శివారు నుండి హనుమంతరావు ఆధ్వర్యంలో భారీ ఎత్తున బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో పలువురు నాయకులు ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు ప్రశాంత్ రెడ్డి, డిసిసి అధికార ప్రతినిధి శ్రీకాంత్, పాపన్నపేట సర్పంచ్ పావని నరేందర్ గౌడ్, సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు వెంకటేశం, మండల పరిధిలోని వివిధ గ్రామాల సర్పంచులు బంజ శ్రీశైలం, దండం సుశీల, శ్రీధర్, శేఖర్, నాగరాజు, అంజయ్య, సిద్ది రాంరెడ్డి, నిమ్మలగారి సిద్దు, కొంపల్లి పాపయ్య, యువజన నాయకులు నీరుడి ప్రదీప్ కుమార్, కుంటి గారి శివ, ప్రశాంత్, దానబాబు శీను ప్రవీణ్, ప్రశాంత్, సామిల్ బట్టి మహేందర్ పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/శివ్వంపేట :** శివ్వంపేట మండలం దంతాన్‌పల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తలు నర్సాపూర్ నియోజకవర్గ ఇంచార్జ్ ఆవుల రాజిరెడ్డి సమక్షంలో శివ్వంపేట పీఏసీఎస్ మాజీ ఛైర్మన్ చింతల వెంకటరాంరెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న కాంగ్రెస్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై కాంగ్రెస్ పార్టీలోకి చేరడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గజేంద్రుల మమతనర్సింలు తదితరులు ఉన్నారు.

# ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**ప్రజాపక్షం /హత్నూర :** హత్నూర మండలం (కసాల ) దౌల్తాబాద్‌లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135 జయంతిని పురస్కరించుకొని కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి నాయకులతో పాటు యువజన సంఘాల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచంలోనే అతి పెద్ద లిఖిత రాజ్యాంగాన్ని అందించిన మహానుభావుడు డాక్టర్ అంబేద్కర్ అన్నారు. ఆయన ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో దౌల్తాబాద్ మాజీ సర్పంచ్ కె. వెంకటేశం, మాజీ ఎంపిపి వావిలాల నర్సింలు, మహమ్మద్ అజీజ్ దౌల్తాబాద్ ,ఉప సర్పంచ్ పటేల్, శేఖర్‌గౌడ్ మహమ్మద్ సాజిద్ ఇబ్రాహిం, కె. సతీష్, హాకీమ్ ,జోగయ్య, కృష్ణ, అరిగే సాయి కుమార్ బిజెపి నాయకులు తోట రాజు తదితరులు పాల్గొన్నారు.



**కొండాపూర్ :** డా. బిఆర్అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని గుంతపల్లి సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా. బి. ఆర్ అంబేద్కర్ 135 వ జయంతిని పురస్కరించుకొని కొండాపూర్ మండలం గుంతపల్లి గ్రామంలో సర్పంచ్ పడమటి అనంత్‌రెడ్డి ఆధ్వర్యంలో జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను కొనసాగిద్దామని అన్నారు.. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి లావణ్య ,వార్డు సభ్యులు గ్రామ పెద్దలు యువకులు ,చిన్నారులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**సంగారెడ్డి :** పోతిరెడ్డి పల్లిలో ఘనంగా డాక్టర్ అంబేద్కర్ 135 జయంతి వేడుకలను శిల్ప వెంచర్ అంబేద్కర్ కాలనీలో స్థానికులు నిర్వహించారు. భారత రత్న ప్రపంచ మేధావి డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135 జయంతి సందర్భంగా ఫోరమ్ అధ్యక్షులు శ్రీధర్ మహేంద్ర అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి అంబేద్కర్ సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్, రవీందర్, నాయక్, శైలేష్ రెడ్డి, స్థానిక యువ నాయకులు తులసీరామ్, పాండు, అంబేద్కర్ కాలనీ వాసులు మల్లేశం రకేష్, శంకర్, చాంద్, పోరమ్ ఫర్ బెటర్, సంగారెడ్డి ఉపాధ్యక్షులు సజ్జద్ ఖాన్, కార్యదర్శి పాండు రంగం ,శ్రీకాంత్ కార్యవర్గ సభ్యులు రాజు మార్కుంది కిషన్ శ్రీకాంత్‌రెడ్డి, రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ దార్శనికత మహోన్నతం

ధూల్మిట్ట సర్పంచ్ గునుకుల లీల జగన్‌మోహన్



**ప్రజాపక్షం/మద్దూరు/ధూల్మిట్ట :** చదువును ఆయుధంగా చేసుకుని తన జీవితంలో ముందుకుసాగి, భారతదేశం గర్వించే భారత రాజ్యాంగాన్ని నిర్మించిన స్పూర్తి ప్రధాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ అని, దేశ స్వాతంత్ర్య అనంతరకాలంలో ప్రపంచానికే ఆదర్శవంతమైన స్వయంపాలన కోసం రాజ్యాంగాన్ని అందించారని సర్పంచ్‌లు గునుకుల లీల జగన్‌మోహన్ రెడ్డి, చెట్కూరి కమలాకర్ యాదవ్, సుద్దాల రేణుక నర్సింహులు అన్నారు. ధూల్మిట్ట, మద్దూరు మండల కేంద్రాలతో పాటుగా అన్ని గ్రామాల్లో డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ధూల్మిట్ట మండలకేంద్రంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో యువజన, కుల సంఘాల నాయకులతో కలిసి అన్నిపార్టీల నాయకులు అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులతో పాటుగా ఆయా గ్రామాల యువజన, కుల సంఘాల నాయకులు మాట్లాడుతూ... అంబేద్కర్ ఆశయా సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని యువత ఆయన అడుగు జాడలో నడుస్తు దేశాభివృద్ధికి పాటు పడాలని సూచించారు.

## ప్రజాపాలన సభను విజయవంతం చేయాలి

**ప్రజాపక్షం/రాయపర్తి:** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళికలో భాగంగ ఈ నెల 16న మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో మండల స్థాయి సభను ఏర్పాటు చేయడం జరుగుతుందని మంగళవారం మండల అభివృద్ధి అధికారి గుగులోత్ కిషన్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ఆయా గ్రామాల సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ అధికారులు, మండల సమైక్య సభ్యులు, యూత్ సభ్యులు పాల్గొనాలని కోరారు.

## భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాలి

**ప్రజాపక్షం/ఖిలా వరంగల్ :** భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవడానికి మనువాదాన్ని తిప్పి కొట్టాలని వరంగల్ అండర్ రైల్వే బ్రిడ్జి ఓంకార్ భవనంలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా పూలమాలతో ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది. అనంతరం వరంగల్ నగర సహాయ కార్యదర్శి సుంచు జగదీశ్వర్ అధ్యక్షతన మనువాదం భారత రాజ్యాంగం ప్రభావం అనే అంశం పైన సెమినార్ నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంసిపిఐయూ కేంద్ర కమిటీ సభ్యులు సంగతి సాంబయ్య, గోన కుమారస్వామిలు హాజరై డాక్టర్ బిఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సమావేశానికి ముఖ్య వక్తగా మాలోతు సాగర్ హాజరై మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో తెలుగు రాష్ట్రాల్లో సుప్రీం కోర్టు క్రిస్టియన్స్‌గా మారిన దళితులకి ప్రభుత్వం ఇచ్చే సౌకర్యాలు వర్తించవని తీర్పు చెప్పడం సిగ్గుచేటని అన్నారు. భారతీయ సమాజంలో ప్రపంచంలో అనేక రుగ్మతలు ఉన్నాయని అన్నారు. ఇలాంటి కుల వ్యవస్థను బిజెపి ఆర్ఎస్ఎస్ సంస్థలు కులాల మధ్య చిచ్చులు పెడుతున్నారని వాటిని పెంచి పోషిస్తున్నాయని అన్నారు. బిజెపి పాలనలో భారత రాజ్యాంగం పెను ప్రమాదంలో ఉందని భారత రాజ్యాంగాన్ని పరిరక్షించుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో హన్మకొండ జిల్లా కార్యదర్శి హంసరెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ముక్కెర రామస్వామి, జిల్లా కమిటీ సభ్యులు ఎగేని మల్లికార్జున్, ప్రత్యూష, గనేపాక ఓదెలు, నగేష్, నర్సయ్య, ప్రభాకర్, నగర గోవర్ధన్, రాజు, నాయకులు ఐలయ్య, బాపు, రామస్వామి, పూలమ్మ, ఆశాబేగం, నవీన, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి

**ప్రజాపక్షం / నల్లబెల్లి :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలంలో ఘనంగా నిర్వహించారు . కాంగ్రెస్,బిఆర్ఎస్ మండల పార్టీల ఆధ్వర్యంలో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు . ఈ సందర్భంగా నల్లబెల్లి బస్టాండ్ అవరణలో అంబేద్కర్ విగ్రహానికి బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు బానోతు సారంగపాణి ,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మాలోతు చరణ్ సింగ్ తన అనుచరులతో పూలమాల వేశారు . ఈ కార్యక్రమంలో నల్లబెల్లి సర్పంచు నాగెల్లి జ్యోతి ప్రకాష్ ,చెట్టుపల్లి మురళీధర్ ,కాంగ్రేస్ పార్టీ నాయకులు తిరుపతిరెడ్డి ,రఘుపతిరావు ,రమేష్ ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రవీణ్ గౌడ్, శ్రీనివాస్ గుప్త తదితరులు పాల్గొన్నారు

# అంబేద్కర్ ప్రపంచం గర్వించదగ్గ మేధావి

### మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్



**ప్రజాపక్షం/వెల్దుర్తి:** యావత్తు ప్రపంచం గర్వించదగ్గ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆంజనేయులు గౌడ్ అన్నారు. మంగళ వారం మెదక్ జిల్లా వెల్దుర్తి మండలం శేరీల గ్రామంలో నూతన అంబేద్కర్ ఆవిష్కరించారు. ఆయన జయంతిని పురస్కరించుకొని అంబేద్కర్ విగ్రహానికి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, భారతదేశానికి రాజ్యాంగాన్ని అందించిన గొప్ప మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని కొనియాడారు. ఈ దేశంలో కొనసాగుతున్న అస్పృశ్యత, అంటరానితనానికి వ్యతిరేకంగా ఆనాడే పోరాటం నడిపిన ఉద్యమ సూర్యుడు అని గుర్తు చేశారు. అంబేద్కర్ రాసిన భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారమే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు జరిగిందని పేర్కొన్నారు. అంబేద్కర్ జీవితాన్ని ఈ తరం యువత స్ఫూర్తిగా తీసుకొని నిరక్షరాస్యత లేని దేశంగా తీర్చిదిద్దడంలో ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆవుల రాజిరెడ్డి, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, తూప్రాన్ సీఐ రంగ కృష్ణ, వెల్దుర్తి ఎస్సై రాజు, వెల్దుర్తి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహేష్ రెడ్డి, శేరిలా సర్పంచ్ లావణ్య, పిఎసిసి ఎస్ డైరెక్టర్ నాలా చెరువు కిష్టా గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నరసింహారెడ్డి, ముక్తా బాయ్, రవి, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

**అంబేద్కర్ ఆశయ సాధనకు కృషి: చంద్రం కృష్ణ గౌడ్**

**కౌడిపల్లి :** మంగళవారం అంబేద్కర్ జయంతిని పురస్కరించుకుని మండల కేంద్రమైన కౌడిపల్లిలోని స్థానిక బస్టాండ్ ఆవరణలో స్థానిక సర్పంచ్ చంద్రం కృష్ణ గౌడ్ ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దళిత సంఘాల నేతలు సంజీవ్ ఊరట్ల శివ, కూకుట్లపల్లి సర్పంచ్ కుమార్, హాజరయ్యారు. ఈ సందర్భంగా అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కేక్ కట్ చేసి మిఠాయిలను పంచిపెట్టారు. ఈ సందర్భంగా సర్పంచ్ మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రం కృష్ణ గౌడ్ మాట్లాడుతూ, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహనీయుడని అణగారిన వర్గాల అభ్యున్నతి కోసం రాజ్యాంగాన్ని రచించి పేదల పక్షాన నిలబడిన మహా నేత అని అన్నారు. అలాంటి మహనీయుని ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని సూచించారు. ఈ సందర్భంగా దళిత నేతల విజ్ఞప్తి మేరకు కౌడిపల్లిలో అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చాడు. ఈ సందర్భంగా నేతలు సంజీవ్ ఊరట్ల శివ, కూకుట్లపల్లి సర్పంచ్ కుమార్ మాట్లాడుతూ, అంబేద్కర్ మహనీయుడని కొనియాడారు. కౌడిపల్లిలో విగ్రహ ఏర్పాటుకు కృష్ణ గౌడ్ సానుకూలంగా స్పందించడం అభినందనలు తెలియజేశారు. కుకుట్లపల్లి గ్రామంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఉపసర్పంచ్ శ్వేత మల్లికార్జున్ గౌడ్, యువజన కాంగ్రెస్ నాయకులు రాగుల భూమయ్య పటేల్ జిల్లా యువ నాయకులు శ్రీనివాస్ గుప్తా , జిల్లా యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకటేశ్వరరావు, తిరుమలేష్ బచ్చలి నాగరాజు, కుట్లపల్లిలో అంబేద్కర్ సంఘం నాయకులు పద్మారావు సంజీవులు, సామెల్, కొండల్, దావీదు, ప్రభాకర్, నాయకులు కాంతారావు, ఇక్బాల్, వివిధ గ్రామాల దళిత సంఘాల నాయకులు అంబేద్కర్ అభిమానులు పాల్గొన్నారు.

# ముగ్గురు మహనీయుల వల్లే బతుకులు మారాయి

### మంద కృష్ణ మాదిగ



**ప్రజాపక్షం/సిద్దిపేట అర్బన్ :** దేశంలోని పేదలు,అణగారిని వర్గాల ప్రజల బతుకులు ముగ్గురు మహనీయుల వల్లనే మారాయని,అందులో మొదటి వ్యక్తి జ్యోతిరావ్ పూలే,రెండవ వ్యక్తి ఆంబేద్కర్,మూడవ వ్యక్తి జగ్జీవన్ రాం అని ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ పేర్కొన్నారు. మంగళవారం సిద్దిపేట అర్బన్ మండలంలోని మందపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన ఆంబేద్కర్,జగ్జీవన్ రాం విగ్రహావిష్కరణకు ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జగ్జీవన్ రామ్ చేసిన సేవలు ఇప్పుడిప్పుడే తెలుస్తున్నామని,గాంధీతో స్వాతంత్రోద్యమంలో కలిసి పని చేశాడని, ఆంబేద్కర్‌తో రాజకీయాలలో కలిసి పని చేశాడని అన్నారు. ఆయన పోరాటం వల్లనే కేంద్రంలో మంత్రి పదవి వచ్చిందని,50 ఏళ్లకు పైగా ఓటమి లేకుండా చట్టసభల్లో ప్రాతినిధ్యం వహించిన వ్యక్తి జగ్జీవన్ అని,రాగ్యాంగ రచన ఆంబేద్కర్ చేస్తే,రాజ్యాంగం ఆమోదించడానికి సహకరించిన వ్యక్తి జగ్జీవన్,వారి కష్టం ఫలితమే నేటి రాజ్యాంగ అన్నారు. 33 కోట్ల దేవతలున్నా దళితులు, పేదల జీవితాల్లో మార్పు రాలేదని,పూలే, అంబేద్కర్, జగ్జీవన్ రామ్ అనే ముగ్గురు మహనీయుల వల్లనే దళితులు,పేదల్లో మార్పు వచ్చిందని తెలిపారు. ఎస్‌సి,ఎస్‌టి కమీషన్ చైర్మన్ బక్కి వెంకటయ్య, ఎంఎల్‌సి దేశపతి శ్రీనివాస్, మాజీ ఎంఎల్‌ఏ రసమయి బాల కిషన్ తదితరులు పాల్గొన్నారు.

# నెక్కొండ మార్కెట్ యార్డు తాత్కాలికంగా మూసివేత



**ప్రజాపక్షం/నెక్కొండ :** నెక్కొండ మండలంలోని 39 గ్రామాలకు చెందిన రైతులకు సంబంధించిన కీలక ప్రకటన వెలువడింది. నెక్కొండ మార్కెట్ యార్డులో మొక్కజొన్నలను ఆరబెట్టేందుకు అలాగే లారీల రాకపోకలకు సరిపడ స్థలం లేకపోవడంతో యార్డ్ గేట్‌కు తాళం వేసినట్లు అధికారులు తెలిపారు. స్థలాభావం కారణంగా ప్రస్తుతం మార్కెట్ యార్డులో కార్యకలాపాలు నిలిపివేయబడిన నేపథ్యంలో రైతులు తమ పంటలను తాత్కాలికంగా మార్కెట్‌కు తీసుకురాకుండా ఉండాలని సూచించారు. ఈ పరిస్థితి దృష్ట్యా మూడు రోజుల తర్వాత శుక్రవారం నుండి మార్కెట్ యార్డును తిరిగి ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఆ రోజు నుండి రైతులు తమ మొక్కజొన్నలను ఆరబెట్టుకొని మార్కెట్‌కు తీసుకురావచ్చని పేర్కొన్నారు. మార్కెట్‌కు వచ్చిన వెంటనే సంబంధిత రిజిస్టర్‌లో తమ పేర్లు నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ విషయాన్ని పిఏసిఎస్ సిఈఓ మోడెం సురేష్ వెల్లడించారు. రైతులు సహకరించాలని అధికారులు కోరారు.

## అంబేద్కర్ జయంతి వేడుకలు



**ప్రజాపక్షం/ నర్సంపేట :** నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ అంబేద్కర్ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ పెండెం శ్రీలక్ష్మి రామానంద్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో దళిత రత్న అవార్డు గ్రహీత కల్లెపెల్లిప్రణయదీప్ మాదిగ, దళిత ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ డాక్టర్ వెంకటేశ్వర్లు,మున్సిపల్ కమిషనర్ భాస్కర్, కాంగ్రెస్ పిసిసి సభ్యులు పెండం రామానంద్, దళిత ప్రజాసంఘాల జేఏసీ కో కన్వీనర్ అందే రవి, జన్ను సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.

**బిజెపి ఆధ్వర్యంలో:** భారత రాజ్యంగా నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నర్సంపేట పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈకార్యక్రమంలో బిజెపి ఫ్లోర్ లీడర్ జూలూరు రోజా రాణి, నర్సంపేట పట్టణ అధ్యక్షులు గూడూరు సందీప్ రూరల్ అధ్యక్షులు తనుగులఅంబేద్కర్, రాష్ట్ర ఓబీసీ మోర్చా అధికారా ప్రతినిధి గడ్డం ఆంజనేయులు, నియోజకవర్గ యువ మోర్చా నాయకులు జూలూరు మనీష్ గౌడ్, సీనియర్ శీలం సత్యనారాయణ, దుగ్యాల సమ్మయ్య, పోనుగోడు రవీంద్ర చారి, గోలి యుగేందర్, మాజీ ఎంపీటీసీ భాషబోయిన రాజు, బిజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు కొంకీస విగ్నేష్ గౌడ్, రూరల్ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి రాము, పట్టణ ఉపాధ్యక్షులు ఠాకూర్ విజయ్ సింగ్, కాసుల నాగేంద్ర బాబు, పురాణి రమేష్, కార్యదర్శులు సామల ప్రవీణ్‌తదితరులు పాల్గొన్నారు.

## మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయాలి

### బిఆర్ఎస్ పార్టీ డిమాండ్



**ప్రజాపక్షం/ నర్సంపేట :** గురిజాలలో మక్కల కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటుచేసి బిఆర్ఎస్ పార్టీ క్లస్టర్ ఇన్‌చార్జి మోటూరి రవి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం గురిజాల గ్రామ కమిటీ ఆధ్వర్యంలో మక్కలు ఆరబోసిన రైతుల కల్లాల దగ్గరికి వెళ్లి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గురిజాలలో గతంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో కెసిఆర్ ప్రభుత్వం హయంలో మక్కల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి గురిజాలతో పాటు సొసైటీలు పరిధిలో ఉన్న అన్ని గ్రామాల రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా మక్కలు ప్రభుత్వం కొనుగోలు చేసేదన్నారు. ఇప్పుడు గురిజాల సొసైటీ పరిధిలోని గ్రామాలలో రైతులు చాలామంది మక్కలు సాగు చేశారని కొనుగోలు కేంద్రం లేక రైతులు చాలా ఇబ్బంది పడుతున్నారని, ప్రభుత్వం వెంటనే స్పందించి గురిజాల సొసైటీ పరిధిలో మక్కలు కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేసి రైతులను ఆదుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు చిన్నపెల్లి నర్సింగం, మాజీ ఎంపిటిసిలు గడ్డం కొమురయ్య, రమేష్, మండల నాయకులు బండారి చిన్న వెంకటేశ్వర్లు, రైతు సమన్వయ కమిటీ కన్వీనర్ రాజమల్లు, మండల నాయకులు సంగం మహేందర్, మండల పార్టీ ఉపాధ్యక్షుడు అల్లి రవి, గౌడ సంఘం గౌరవ అధ్యక్షుడు దేవేందర్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, మాజీ వార్డు సభ్యులు పత్రి కుమారస్వామి, కొమ్మ రవి, కొక్కు రామరాజు, పత్రి అశోక్, పిఏసిఎస్ డైరెక్టర్ సోమయ్య, కురుమ సంఘం మాజీ అధ్యక్షుడు డ్యాక శ్రీనివాస్, సినియర్ నాయకులు ఎడ రమేష్, యశోద నర్సింగం, ఆకుల అశోక్, పోశాల బిక్షపతి, యశోద హరీష్, గర్నెపెల్లి వెంకటేశ్వర్లు, మర్ద కుమారస్వామి, పెద్దారపు కుమారస్వామి, పెద్దారపు వీరస్వామి, కుమ్మరికుంట్ల చంద్రమౌళి, ఆరేపల్లి రాజు, సిరపురపు లక్ష్మీ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అంతు చిక్కని మొక్కజొన్న సొప్ప రవాణా

**ప్రజాపక్షం/నెక్కొండ :** వరంగల్ జిల్లాలో ఈ ఏడాది అతివృష్టి ప్రభావంతో పత్తి పంటలను పికేసిన రైతులు పెద్దయెత్తున మొక్కజొన్న సాగుకు మొగ్గుచూపారు. అనుకూల వాతావరణంతో పంట దిగుబడులు కూడా ఆశాజనకంగా రావడంతో రైతులు సంతోషం వ్యక్తం చేస్తున్నారు. అయితే పంట కోత అనంతరం మిగిలే మొక్కజొన్న సొప్ప(చొప్ప) విషయంలో మాత్రం ఆశ్చర్యకర పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. సాధారణంగా మొక్కజొన్న కోత పూర్తయ్యాక చేలో మిగిలే సొప్పను రైతులు తగులబెట్టడం అనవాయితీ, కానీ అది భూమి సారానికి హానికరమని వ్యవసాయ అధికారులు పదే పదే హెచ్చరిస్తున్నారు. సొప్పను తగలబెట్టడం వలన నేలలోని సూక్ష్మ జీవులు నశించి, భవిష్యత్ పంటలకు వ్యాధులు సోకే అవకాశాలు పెరుగుతాయని సూచిస్తున్నారు. ఈ నేపథ్యంలో ఈసారి కొత్త పరిణామం కనిపిస్తోంది. రాజస్థాన్, గుజరాత్, మహారాష్ట్ర వంటి రాష్ట్రాలకు చెందిన కొందరు వ్యాపారులు నేరుగా గ్రామాలకు చేరుకొని రైతుల వద్ద నుండి మొక్కజొన్న సొప్పను సేకరిస్తున్నారు. ముఖ్యంగా రైతులకు ఎలాంటి ఖర్చు లేకుండా యంత్రాల సహాయంతో సొప్పను కట్ చేసి, పెద్ద పెద్ద బండిల్స్‌గా తయారు చేసి



రోడ్ల పక్కన నిల్వ చేసి అనంతరం భారీ లారీలలో బయటి రాష్ట్రాలకు తరలిస్తున్నారు. రైతులు ఉచితంగా సొప్ప తొలగించబడుతుందనే సంతోషంలో ఉన్నప్పటికీ, అసలు ఆ సొప్పను ఏ అవసరానికి వినియోగిస్తున్నారన్న విషయంపై స్పష్టత లేకపోవడం సందేహాలకు తావిస్తుంది. కొందరు రైతులు చెబుతున్న దాని ప్రకారం, మొక్కజొన్న కాడలు(కొయ్య కాళ్లు) పశువులకు ప్రమాదకరమిన, వాటిని తొలగించడం వలన ప్రమాదాలు తగ్గుతున్నాయని భావిస్తున్నారు. అయితే వ్యవసాయ రంగ నిపుణులు మరో కోణాన్ని సూచిస్తున్నారు. ఈ మొక్కజొన్న సొప్పను బయోఫ్యూయెల్ తయారీ, పశువుల మేత ప్రాసెసింగ్, కాగితం పరిశ్రమ లేదా బయో మాస్ విద్యుత్ ఉత్పత్తి రంగాల్లో వినియోగించే అవకాశం ఉందని నిపుణులు చెబుతున్నారు. కానీ ఈ విషయంపై అధికారిక సమాచారం లేకపోవడం వలన కొందరు రైతులు ఆందోళనల అనుమానాల మధ్య కొట్టుమిట్టాడుతున్నారు. ఇది ఇలా ఉండగా రైతు వద్ద విలువైన వనరుగా ఉన్న చొప్పను ఉచితంగా తీసుకెళ్ళడం సరైందేనా అనే ప్రశ్నలు కూడా తలెత్తుతున్నాయి. రైతులకు సరైన అవగాహన లేకపోవడం వలన రైతులు తమకు ఆదాయ మార్గంగా ఉపయోగపడే అవకాశాలను వదులుకుంటున్నట్లుగా ఉన్నారు. రైతులకు అవగాహన అవసరం వ్యవసాయ శాఖ అధికారులు ఈ విషయంపై దృష్టి సారించి మొక్కజొన్న చొప్ప వినియోగంపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇవ్వాలని రైతులు కోరుతున్నారు. చొప్పకు మార్కెట్ ధర ఉంటే రైతులకు సరైన ధర కల్పించాల్సిన అవసరం వ్యవసాయ శాఖ అధికారులపై ఉంది. మొత్తానికి మొక్కజొన్న చొప్ప చుట్టు నెలకొని ఉన్న గుట్టు చప్పుడు కాకుండా జరుగుతున్న రవాణా వ్యవహారం ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఒక చర్చనీయ అంశంగా మారింది. రైతులలో అనుమానాలు ఆసక్తి కలిగిన ఈ పరిణామంపై అధికారుల స్పందన కోసం ఎదురుచూపులు కొనసాగుతన్నాయి.

## అంబేద్కర్ ఆలోచనలకు విరుద్ధంగా వ్యాఖ్యానాలు

**ప్రజాపక్షం/నెక్కొండః** సమకాలిన పరిస్థితులపై చర్చ అవసరం భారత రాజ్యాంగ నిర్మాత, సామాజిక న్యాయ సాధకుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ దేశానికి అందించిన విలువలు నేటి సమాజంలో కొత్త చర్చలకు దారి తీస్తున్నాయి. అన్ని వర్గాలకు సమాన న్యాయం కల్పించాలని లక్ష్యంగా పెట్టుకొని 12 మంది సభ్యులతో కూడిన రాజ్యాంగ నిర్మాణ కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించిన అంబేద్కర్, సమగ్ర సమాజ నిర్మాణానికి పునాది వేశారు. అయితే కాలనుగుణ మార్పుల నేపథ్యంలో ఆయన ఆలోచనలను కొందరు తమ స్వార్థ ప్రయోజనాలకు అనుగుణంగా మార్చుకుంటున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంబేద్కర్ ప్రతిపాదించిన సమానత్వం, సామాజిక న్యాయం, అవకాశ సమానత్వం వంటి విలువలను వాస్తవంగా అమలు చేయకుండా వాటిని వక్రీకరించి వ్యాఖ్యానించడం పెరుగుతోందని విశ్లేషకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఆయన ఆలోచనల సారాన్ని కాపాడడం ద్వారా మాత్రమే సమాజంలో నిజమైన సమానత్వం సాధ్యమవుతుందని పేర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో అంబేద్కర్ సిద్ధాంతాలను యథాతథంగా ప్రజలకు చేరవేసే బా ధ్య త ప్రతి వర్గానిదేనని, వాటిని వక్రికరించే ప్రయత్నాలను సమాజం గమనించి ప్రశ్నించాల్సిన అవసరం ఉందని విశ్లేషకులు సూచిస్తున్నారు.

## యూత్ కమిటీ అధ్యక్షురాలిగా ప్రవళిక

**ప్రజాపక్షం / వేలేరు :** వేలేరు మండలకేంద్రంలోని అంబేద్కర్ యువజన ప్రతిష్టాపన కమిటీని గ్రామసర్పంచ్ బిల్ల యాదగిరి ఆధ్వర్యంలో నూతన కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షురాలిగా జోగు ప్రవళిక, ఉపాధ్యక్షులుగా బంక శ్రీనివాస్, ప్రధానకార్యదర్శిగా వరికోలు రాజేష్, సంయుక్త కార్యదర్శిగా కూరపాటి శ్రీనివాస్, కోశాధికారిగా పిండి సునీల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈసందర్భంగా ప్రవళిక మాట్లాడుతూ అంబేద్కర్ యువజన కమిటీ అధ్యక్షులుగా మొదటి సారి మహిళకు అవకాశం రావడం నాఅదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ యాదగిరి,ఉపసర్పంచ్,ప్రతిష్టాపన కమిటీ సభ్యులు కోడూరి రవి,గడమల్ల మొగిళి,మొగిళిచెర్ల చంద్రమౌళి వార్డుసభ్యులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాలి

### నగర మేయర్ గుండు సుధారాణి



**ప్రజాపక్షం/ఖిలా వరంగల్:** అంబేద్కర్ ఆశయ సాధనకు పునరంకితం కావాల్సిన అవసరం ఉందని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయపడ్డారు. మంగళవారం భారతరత్న డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ 135వ జయంతిని పురస్కరించుకొని బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణంలో గల అంబేద్కర్ విగ్రహానికి జిల్లా కలెక్టర్, బల్దియా ఇన్‌చార్జి కమిషనర్ చాహత్ బాజ్‌పాయ్‌తో కలిసి పూల మాల సమర్పించి మేయర్ పుష్పాంజలి ఘటించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాతగా అన్ని వర్గాల వారికి న్యాయం చేసే విధంగా రాజ్యాంగాన్ని రచించడం అందులో విద్యకు అత్యంత ప్రాధాన్యాన్ని కల్పించడం విద్యా హక్కు, ఓటు హక్కు కల్పించడం జరిగిందని ఐక్యరాజ్యసమితి అంబేద్కర్ జయంతిని నాలెడ్జ్ డే(విజ్ఞాన దినోత్సవం)గా జరుపుకోవడం జరుగుతుందని, అంతర్జాతీయ స్థాయిలో వివిద దేశాల్లో అంబేద్కర్ జయంతిని నిర్వహిస్తున్నారన్నారు. ఎస్సి, ఎస్టిలకే కాకుండా బడుగు బలహీన వర్గాలకు సమాజంలోని అన్ని వర్గాలకు న్యాయం చేశారని ఆయన ఆశయ సాధనకు పనిచేయాల్సిన అవసరం ఉందని ఆ దిశగా ముందుకు సాగాలని, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల సాకారం కావడానికి ఆయన రాసిన రాజ్యాంగమే కారణమని అన్ని వర్గాల ప్రజలకు న్యాయం చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడానికి రాజ్యాంగమే స్ఫూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ చంద్రశేఖర్, సిహెచ్ఓ రమేష్, పిఆర్ఓ ఆయుబ్ అలీ, ఇన్‌చార్జి సిటీ ప్లానర్ రవీందర్ రాడేకర్, డిప్యూటీ కమిషనర్ బిర్రు శ్రీనివాస్, ఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, జేఏసి అధ్యక్షుడు బొట్ల రమేష్, గౌరవ అధ్యక్షులు బాకం సంతోష్, ఎల్పుల ధర్మరాజు, పాల్గొన్నారు.

## జార్జిరెడ్డి వర్ధంతి కార్యక్రమం




**ప్రజాపక్షం/ నర్సంపేట :** పిడిఎస్‌యూ వ్యవస్థాపకులు జార్జి రెడ్డి స్ఫూర్తితో విద్యా కాషాయీకరణను వ్యతిరేకంగా పోరాడుదామని పిడిఎస్‌యు వరంగల్ జిల్లా అధ్యక్షుడు కొమ్ముకరవి అన్నారు. పిడిఎస్‌యు వ్యవస్థాపకులు జార్జి రెడ్డి 54వ వర్ధంతి సందర్భంగా ఎస్సీబాయ్స్ హాస్టల్ వసతి గృహం లో నర్సంపేట డివిజన్ కార్యవర్గం రేవంత్ ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి కొమ్ముక రవి పూలమాల నివాళులర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ విద్యార్థి ఉద్యమాల చరిత్రలో చెరగని ముద్ర జార్జిరెడ్డిదేనన్నారు. సమా సమాజ స్థాపనకై, శాస్త్రీయ విద్యా సాధనకై లక్ష్యంగా విప్లవ పోరాట మార్గాన్ని ఎంచుకొని పెత్తందరి, భూస్వామ్య వ్యవస్థలను పేకిలించి ధైర్యశాలి గొప్ప పోరాటయోధుడు జార్జిరెడ్డి అని కొనియాడారు. 70వ దశకంలో ఉస్మానియా యూనివర్సిటీలో కులమతల పేరుతో దాడులు చేస్తూ, మరి ముఖ్యంగా మహిళలపై అత్యాచారాలు చేస్తూ అరాచకత్వానికి తెర లేపుతున్న తరుణంలో, జార్జ్ ఉస్మానియాలోకి విద్యార్థిగా ప్రవేశం పొంది అకాడమిలో అగ్రమింగ నిలుస్తూ , మరోవైపు ఇంతటి అరాచకాలను చూస్తూ సాహించలేక, బాధిత వర్గానికి అండగా ఉంటూ దాడులకు గురైన అందరికీ బాసటగా నిలబడుతూ, భరోసాను ఇస్తూ, వారిలో పోరాట చైతన్యాన్ని నింపుతూ మనువాదుల గుండెల్లో రైళ్లు పరిగెత్తించినా ధైర్యశాలి మన జార్జ్ అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ నాయకులు భరత్, ప్రశాంత్, నాగరాజు, సాయి చరణ్, కిట్టు, స్వాత్విక్ విజయ్, రాజు తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా అంబేద్కర్ జయంతి

**ప్రజాపక్షం/నెక్కొండః** భారత రాజ్యాంగ రూపకర్త డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా నెక్కొండ మండల కేంద్రంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఆంబేద్కర్ సెంటర్‌లో ఉన్న విగ్రహానికి పూలమాలలు వేసి నాయకులు, ప్రజలు ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నెక్కొండ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ పెండ్యాల హరిప్రసాద్, ఎంఆర్‌పిఎస్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, కోర్ కమిటీ సభ్యుడు ఈదునూరి యాకయ్యతో పాటు వివిధ రాజకీయ పార్టీల నాయకులు, మండల అంబేద్కర్ యువజన సంఘం సభ్యులు పాల్గొన్నారు. అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష భారత రాష్ట్ర సమితి, ఏఐటియూసి జిల్లా అధ్యక్షులు చెన్నకేశవులు(సిపిఐ)బిజెపి, తదితర పార్టీల నాయకులు హాజరై విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. సామాజిక న్యాయం, సమానత్వం కోసం అంబేద్కర్ చేసిన సేవలను ఈ సందర్భంగా వారు స్మరించుకున్నారు.

## పేదలకు అండగా ఎన్ఎఫ్‌బిఎస్

**ప్రజాపక్షం/నెక్కొండః** పేద కుటుంబాల్లో ప్రధాన ఆధారమైన వ్యక్తి మరణించిన సందర్భంలో ఆ కుటుంబానికి ఆర్థికసాయం అందించేందుకు కేంద్ర ప్రభుత్వం జాతీయ కుటుంబ ప్రయోజన పథకం(ఎన్ఎఫ్‌బిఎస్)ను అమలు చేస్తుందని ఇన్‌చార్జి ఎంపిడిఓ దయాకర్ తెలిపారు. ఈ పథకం ద్వారా అర్హులైన కుటుంబాలకు ఒకేసారి రూ.20వేలను బ్యాంక్ ఖాతాలో జమ చేయడం జరుగుతుంది. ఈ పథకానికి అర్హత పొందేందుకు కుటుంబం బిపిఎల్ జాబితాలో ఉండాలని, అలాగే మరణించిన వ్యక్తి వయస్సు 18 నుండి 59 సంవత్సరాల మధ్య ఉండాలి. కుటుంబానికి ఆదాయం తెచ్చే వ్యక్తి మరణించి సహజ సమరణం లేదా ప్రమాద మరణం రెండింటికి ఈ పథకం వర్తిస్తుంది. అయితే ఇతర ప్రభుత్వ పథకాల ద్వారా ఇప్పటికే లబ్ధి పొందిన వారు ఈ పథకానికి అర్హులు కారు. పథకం ప్రయోజనం పొందేందుకు మరణ ధృవపత్రం, ఆధార్‌కార్డు, రేషన్, బిపిఎల్ కార్డు, బ్యాంక్ పాస్‌బుక్ జిరాక్స్, కుటుంబ సభ్యుడి ఫోటో, రెవెన్యూ అధికారుల ధృవీకరణ పత్రం వంటి అవసరమైన పత్రాలను సమర్పించాలి. అభ్యర్థులు తమ గ్రామ లేదా వార్డు సచివాలయం, మండల అభివృద్ధి కార్యాలయం లేదా సేవా కేంద్రం, ఆన్‌లైన్ పోర్టల్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చు. మరణం జరిగిన 6 నెలల లోపు దరఖాస్తు చేయడం తప్పనిసరి, పేద కుటుంబాలకు ఆర్థికంగా తోడ్పాటు అందించే ఈ పథకం ద్వారా ఆపద సమయంలో కొంత ఉపశమనం లభిస్తుందని అధికారులు తెలిపారు.

## అసమానతలు లేని సమాజం కోసం తపించిన మహానేత

### ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి



**ప్రజాపక్షం/రాయపర్తిః** అసమానతలు లేని సమాజం కోసం అనునిత్యం తపించిన మహానేత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్, బిఆర్ఎస్ జిల్లా నాయకులు పరుపాటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంతో పాటు మండలంలోని మైలారం, ఊకల్ గ్రామాలలో నిర్వహించిన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవాలలో ముఖ్య అతిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అణగారిన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహనీయుడు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ అని అన్నారు. ప్రతి ఒక్కరు అంబేద్కర్ ఆశయ సాదన కోసం పాటుపడాలని కోరారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ విగ్రహాల కమిటీ అధ్యక్షుడు ఐత రాజు, మాజీ ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, రాష్ట్ర ఎస్‌సి యూనియన్ ఉపాధ్యక్షులు సురేందర్ రాథోడ్ నాయక్, మండల పార్టీ అధికార ప్రతినిధి తాళ్లపెల్లి సంతోష్‌గౌడ్, మండల పార్టీ నాయకులు లేతాకుల రంగారెడ్డి, సంది దేవేందర్ రెడ్డి, పెరటి యాదవ రెడ్డి, సర్పంచ్ గారే నర్సయ్య, మాజీ ఎంపిటిసి ఐత రాంచందర్, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి చందు రామ్, పెద్ద గోళ్ళ రాజు, ఎండి అక్బర్, సంకినేని ఎల్లస్వామి, ఉబ్బని సింహాద్రి, ఐత రవి, ఐత జంపి, చందు లక్ష్మ ణ్, గారే విష్ణు, గారే నరేష్, అంబేద్కర్ వాదులు, స్థానిక నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మంజులకు సేవా పురస్కారం

**ప్రజాపక్షం/కెయు క్యాంపస్ :** విద్య ఫౌండేషన్ 12 వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని సామాజిక సేవా రంగంలో సేవ చేస్తున్న ఐదుగురిని ప్రతి యేటా సేవా పురస్కారంతో సత్కరించడంలో భాగంగా ఈ సంవత్సరం సామాజిక సేవా రంగంలో తన వంతు బాధ్యతగా సేవ చేస్తూ అందరి మన్ననలు పొందుతున్న ఎల్ బి విద్యా కళాశాల అధ్యాపకురాలు, ప్రముఖ చిత్ర కారిణి, సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ అధినేత డాక్టర్ మంజుల సాగంటికి సేవా పురస్కారం 2026 అందించారు... ఆమె అవసరం ఉన్న వారికి ఆపన్న హస్తం అందిస్తూ, అటు సమాజానికి, ఇటు కళామతల్లికి సేవ చేస్తూ ముందు తరాలకు బాటలు వేస్తుంది. ఒంటరిగా, ఎలాంటి ఆధారం లేనివారికి చేతనైనా సాయం చేయడం, వరదల కారణంగా నివాసాలులు కోల్పోయిన వారికి నిత్యావసర సరుకుల పంపిణీ, ఇలా ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్న తనకు ఈ అవార్డు ఇవ్వడం ఆనందకరం అని సంతోషం వ్యక్తం చేశారు ఫౌండేషన్ వ్యవస్థాపకులు బిల్లా మహేందర్. ఈ పురస్కారం వరంగల్ ఎం పి కడియం కావ్య గారి చేతుల మీదుగా అందుకున్న మంజుల అందరికి కృతజ్ఞతలు తెలిపారు.

